తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 321 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఫిబ్రవరి 28, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






● ఆనాటి ప్రభుత్వం ఏపీఐఐసీ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు ● ప్రభుత్వాన్ని కోరిన దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ ● సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో భేటీ

# ప్రాజెక్టులపై పెండింగ్ వివాదాలను పరిష్కరించండి

**హైదరాబాద్,27(తెలుగు వెలుగు):** తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సమావేశమై వివిధ ప్రాజెక్టులపై నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హెూటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి వివరాలు 2లో

## ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

● కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది
● ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
● కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది వివరాలు 2లో

## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

● నిపుణులను సంప్రదించకుండానే ఎస్ఎల్‌బీసీ పనులు
● ఎస్ఎల్‌బీసీ ఘనటకు సీఎం రేవంత్‌దే పూర్తి బాధ్యత : కేటీఆర్



**హైదరాబాద్, 27(తెలుగు వెలుగు):** సీఎంకు ఏపని ఎలా చేయాలో తెలియక ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్ల నాటి ప్రాజెక్టు పనులను నిపుణులను సంప్రదించకుండానే ప్రారంభించారని, 8 మంది కార్మికులు టన్నెల్ చిక్కుకోవడానికి అదే కారణమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇతరులను నిందించడం మానుకుని పనిపైన దృష్టిపెట్టాలని సూచించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్లో 8 కార్మికులు చిక్కుకున్న ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను నిందించడంపై కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డికి పని చేతగాదని మండిపడ్డారు. 'ఆయనకు ఎలా పని చేయాలో తెలియకపోతే ఇతరులపై ఆరోపణలు చేయడం సులభంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. పదేళ్ల కిందటి ప్రాజెక్టు పనులను వివరాలు 2లో




## తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు

☛ మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె
☛ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు

**హైదరాబాద్, 27(తెలుగు వెలుగు):** మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

● 3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ పక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ



ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు వివరాలు 2లో



## వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు

☛ ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబీఎం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బురద తొలగించే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు వివరాలు 2లో

## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా..?

☛ కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా
☛ సిఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
☛ మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





## వికసిత భారత్ పేరుతో జేబులు గుల్ల

- కేవలం పదిశాతం మాత్రమే ఆదాయం పొందుతున్నారు
- మోడీ తీరుపై ఘాటు మల్లికార్జున ఖర్గే విమర్శలు

## తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

☛ రాష్ట్ర ప్రాజెక్టులపై అనేకమార్లు కేంద్రానికి నివేదించాం
☛ గత పదేళ్లలో కాలయాపన చేసిన బిఆర్ఎస్
☛ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



**సిద్దిపేట,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడంలేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి వివరాలు 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

(మొదటి పేజీ తరువాయి)

నిపుణులను, ఇంజినీర్లను సంప్రదించకుండానే మొదలుపెట్టారని విమర్శించారు. అదే ఇప్పుడు 8 మంది కార్మికులు టన్నెల్ లోపల చిక్కుకోవడానికి కారణమైంది' అని కేటీఆర్ ఆరోపించారు. కార్మికులు టన్నెల్ చిక్కుకుని ఇన్నిరోజులవుతున్నా ఇప్పటదాకా వారి ఆచూకీ కనిపెట్టలేక పోయారని, వారి బతికున్నారో మరణించారో కూడా ఎవరికీ తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డి ఇతరులపై నిందలు వేయడం మానుకుని పనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, మాటతీరు ముఖ్యమంత్రి లాగే ఉండాలని, చవకబారు మంత్రిలా ఉండకూడదని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది.

## వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబిఎం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరుచేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

## కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం

**- ఇరు రాష్ట్రాలు జాగ్రత్తగా వాడుకోవాలి**

**- కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. రెండు జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్ది పాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన నీటిని ప్రణాళికతో వాడుకోవాలని తెలిపింది. పక్షం రోజులకు ఒకసారి పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకెళ్లాలని సూచించింది.

## నిర్మాత కేదార్ మృతిపై అనుమానాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** సినీ నిర్మాత కేదార్ చుట్టూ తెలంగాణ రాజకీయం తిరుగుతోంది. దుబాయ్ లో ఉన్న కేదార్ సెలగం శెట్టి అను మానాస్పద స్థితిలో చనిపోయారు. ఫిబ్రవరి 25న తన ఫ్లాట్‌లో నిద్రలోనే చనిపోయారు కేదార్. దీంతో ఆయన మృతిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. మూడు రోజులైనా కేదార్ మృతదేహం ఇండియాకు తీసుకురాలేదు. కేదార్ మృతిపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. కుటుంబ సభ్యులు కోరితే కేదార్ మృతిపై దర్యాప్తు జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇదిలాఉంటే.. గత ఏడాది ర్యాడిసన్ డ్రగ్స్ కేసులో కేదార్ అరెస్ట్ అయ్యారు. ఆనంద్ దేవరకొండ నటించిన గం గం గణెళిశా చిత్రానికి ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు కేదార్. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌తో కేదార్‌కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. షకీల్ సైతం ప్రస్తుతం దుబాయ్‌లోనే ఉంటున్నారు. సెలబ్రిటీలకు, ఇతర రాజకీయ ప్రముఖులకు దుబాయ్‌లో ప్రాపర్టీస్ కొనుగోళ్లు, ఇతర వ్యాపారల్లో మధ్యవర్తిగా కేదార్ వ్యవహరించేవాడని సమాచారం.. ఈ క్రమంలో కేదార్ హఠాన్మరణం.. పలు అనుమానాలకు తావిస్తోంది.

## ప్రాజెక్టులపై పెండింగ్ వివాదాలను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రి గారికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా..?

- కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా
- సిఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** ఎవరిని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు రుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం ప్రక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారని రేవంత్ ఆరోపించారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి కిషన్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు.

## తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలాసార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ , మూసీ, ఓఆర్ఓఆర్, ట్రిపుల్ ఆర్ , హైదరాబాద్ తాగునీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చాల్సి ఉందని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వేరు కాదని గమనించాల్సి వస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అని ముందు నుంచి చెబుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా తీసుకున్న కుల సర్వేపై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రం ఎప్పుడైతే ఈబీసీకి సంబంధించి షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చాల్సిందేనని.. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గుజరాత్‌లో ప్రధాని మోదీ స్టేట్మెంట్ ఉంది దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని అన్నారు. కొంతమంది నేతలు తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ - ఇండియా అంటూ నేతలు రెచ్చగొడుతున్నాని ధ్వజమెత్తారు. తమకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. తమిళనాడులోఎన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరూ ఒక్క మాట మీదనే ఉంటారని చెప్పారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరారు. అది కేంద్ర ప్రభుత్వం బాధ్యతని.. లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు వింటే నవ్వువస్తోందని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం తాగు, సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## వికసిత భారత్ పేరుతో జేబులు గుల్ల

- కేవలం పదిశాతం మాత్రమే ఆదాయం పొందుతున్నారు
- మోడీ తీరుపై ఘాటు మల్లికార్జున ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27(తెలుగు వెలుగు):** ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ ద్వారా దేశ ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. మాటలుతప్ప ఆచరణలో కానరావడం లేదని అన్నారు. ఈమేరకు కేంద్రంలోని మోదీ సర్కార్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. కొందరు సంపన్నుల ఖజానాను నింపుతోందని ఆరోపించారు. ఖర్చు చేసేందుకు కోట్లాది మంది ప్రజల వద్ద అదనపు ఆదాయం లేదన్నారు. భారత్ సుంకాలు, వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటోందని ఖర్గే వ్యాఖ్యానించారు. మోదీజీ..ఖర్చు చేయడానికి కోట్లాది భారతీయులకు అదనపు ఆదాయం లేదు. దేశ జీడీపీలో 60శాతం ప్రజలు ఖర్చు చేయడంపైనే ఆధారపడి ఉంది. కానీ, దేశంలో 10 శాతం మంది మాత్రమే ఆర్థిక వృద్ధి, వినియోగాన్ని పెంచుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది. వాణిజ్యంలోనూ అడ్డంకులున్నాయి. నిరుద్యోగం ఊబిలో యువత చిక్కుకుపోయింది. ద్రవ్యోల్బణం పీడిస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో సామాన్యులకు ఎలాంటి ప్రయోజనాలు దక్కలేదు. మీరు చెబుతున్న వికసిత్ భారత్ సాధారణ ప్రజల జేబులను ఖాళీ చేస్తోంది. కొందమంది సంపన్నుల ఖజానా నింపుతోందని మల్లికార్జున ఖర్గే విమర్శలు చేశారు.

## ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లనీయకుండా హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు

**మహబూబ్‌నగర్,27(తెలుగు వెలుగు):** ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు వద్దకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు పలువురు నేతలు చేరుకున్నారు. అయితే సొరంగంలోకి వెళ్లనీయకుండా హరీశ్‌రావు బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హరీశ్‌రావు, ఇతర నాయకులు రోడ్డుపైనే బైఠాయించిన నిరసన తెలిపారు. పోలీసుల తీరుపై హరీశ్‌రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనను పరిశీలించేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి గురువారం బయల్దేరిన సంగతి తెలిసిందే. కల్వకుర్తిలో బీఆర్ఎస్ నేతలతో కలిసి హరీశ్‌రావు టీ తాగారు. అనంతరం అక్కడ్నుంచి నేరుగా ఎస్ఎల్బీసీ సొరంగం వద్దకు చేరుకున్నప్పటికీ.. లోపలికి పోలీసులు అనుమతించడం లేదు. భారీగా పోలీసులు మోహరించారు. మీడియాపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు.





## సిద్ధులూరులో వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

- సోమేశ్వరుడిని ఘనంగా ఊరేగింపు
- పోటెత్తిన భక్తులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 తెలుగు వెలుగు:** వికారాబాద్ మండల్ సిద్దులూర్ గ్రామంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం జరిపించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదిదంపతులైన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహొాత్సవ ఊరేగింపు గ్రామంలో గత 5 ఐదు సంవత్సరాలు నుండి ప్రతి ఏటా డప్పులతో సోమేశ్వరుని, పార్వతి పరమేశ్వరుని, పల్లకిలో ఊరేగింపు చేస్తారు. సోమేశ్వరుని ఆలయం లోపల శివపార్వతులు, వీరబ్రహ్మేంద్ర స్వామి, గణపతి, కుమార స్వామి,ఉన్నారు. సోలి రాఘవేందర్ రెడ్డి, గడ్డల సంతోష్ కుమార్ ముందుండి గ్రామంలో ఉన్న చిన్న పెద్ద, పురుషులు, స్త్రీలు బేధ అభిప్రాయం లేకుండా అందరితో కలిసి శివపార్వతుల కళ్యాణం జరిపిస్తారు. అదేవిధంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి గ్రామ చరిత్ర లో చిన్నరూల్లో అభివృద్ధి అనేది కనపడింది. తల్లిదండ్రులు బాధ్యత తీసుకుంటే తనయులను చూసి తన్మయత్వం పొందే అవకాశం తప్పకుండా భగవంతుడు కలిగిస్తాడు, అనడానికి ఇదే నిదర్శనం. గడ్డల బసప్ప కుమార్తె, చిన్నారి ఆరాధ్య వేసిన శివ దండకం కళ్లకు ఎంత ఇంపుగా ఉంటూ మనసుకి ఎంతో ఆనందాన్ని కలిగించింది. అమ్మాయి దండకం ఆరంభ దశలోనే ఎంతో అన్యోన్యంగా ఉంది. గ్రామంలో ఇంక ఎంతో మంది ఆణిముత్యాలు బయటకు రావాలని అన్నారు. మన అందరి తరపున ఆ భగవంతుడి అనుగ్రహంతో అమ్మాయికి ఆశీర్వాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, పురుషులు, స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను ఢీకొట్టిన లారీ
- బైక్ పై ప్రయాణిస్తున్న భార్యా భర్తలు మృతి

**మల్లంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (తెలుగు వెలుగు):** మల్లంపల్లి మండల కేంద్రంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న భార్యా,భర్తలు అక్కడికక్కడే మృతిచెందారు. .స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావు పేటకు చెందిన ఎండి మహమ్మూద్ (53) , షహిన (45) దంపతులు తమ కుమారుడితో కలిసి అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ కు పని నిమిత్తం వెళ్ళారు. అక్కడి నుంచి సంచరించుకుంటూ తమ సొంత ఊరికి బయలు దేరారు.ఇద్దరు భార్యాభర్తలు ఒక బైక్ పై,మరో బైక్ పై తమ కుమారుడు మల్లంపల్లి నుంచి బుధరావు పేటకు బయలు దేరారు. మల్లంపల్లిలోని నర్సంపేట రోడ్ జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ బలంగా బైక్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమయంలో కుమారుడు పక్కనే ఉన్నప్పటికీ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో మిగిలి పోయాడు. తన కళ్ళ ముందే తల్లిదండ్రుల ఇద్దరు ప్రాణాలు గాలిలో కలిసి పోవడం చూసి గుండెలు పగిలేలా రోదించాడు.ఈ క్రమంలో విషయం తెలుసు న్న ఎస్సై వెంకటేశ్వర్ ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృత దేహాలను ములుగు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయం తథ్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం 151వ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి పట్టభద్రులంతా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనే లక్ష్యంతో ఉన్నారని చెప్పారు.అనంతరం పెదపూడి మండలం గొల్లల మామిడాడ బూత్ నెంబర్ 140, పెదపూడి 138,139 పోలింగ్ బూత్ ల్లో, బిక్కవోలు 147, 148, 149 పోలింగ్ బూత్ ల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కర్రి వెంకటరామారెడ్డి, చింతా సురేష్ రెడ్డి,ఒంటిమి సూర్యప్రకాష్,ఇతర ఎన్ డి ఏ నేతలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌ను కలిసిన నూతనంగా సంక్షేమ సంఘం సభ్యులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం పాండురంగ నగర్, మోతి నగర్ కు సంబంధించిన నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంలో కమిటీ సభ్యులు గురువారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నీ తన జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బండి రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సభ్యులకు బండి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపి శెట్టి రాఘవేందర్, సుధాకర్ రెడ్డి, మరియు కమిటీ మెంబర్స్ రామకృష్ణారావు, బుచ్చయ్య, నరసింహులు, జనార్ధన్, మల్లికార్జున్ రెడ్డి ,నాగేశ్వరరావు అనుపమ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రాడ్యుయేట్ ఎన్నిక



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా అనపర్తి నియోజవర్గంలోని మూడు మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.గురువారం అనపర్తి పిఎస్ 150 లో పురుషులు 517, మహిళలు 328 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 322, మహిళలు 192 మంది ఓటు హక్కు (60.83శాతం) వినియోగించుకున్నారు.పిఎస్ 151 లో పురుషులు 485, మహిళలు 328 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 275, మహిళలు 168 మంది ఓటు హక్కు (54.48శాతం) వినియోగించుకున్నారు.పిఎస్ 152 లో పురుషులు 412, మహిళలు 279 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 252, మహిళలు 293 మంది ఓటు హక్కు (78.87శాతం) వినియోగించుకున్నారు.బిక్కవోలు పిఎస్ 147 లో పురుషులు 363, మహిళలు 370 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 332, మహిళలు 186 మంది ఓటు హక్కు (70.8 శాతం) వినియోగించుకున్నారు. పిఎస్ 148 లో పురుషులు 561, మహిళలు 133 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 314, మహిళలు 202 మంది ఓటు హక్కు (74.35 శాత ం) వినియోగించుకున్నారు. పిఎస్ 149 లో పురుషులు 561, మహిళలు 206 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 122, మహిళలు 103 మంది ఓటు హక్కు (44.82 శాతం) వినియోగిం చుకున్నారు.రంగంపేట పిఎస్ 44 లో పురుషులు 493, మహిళలు 201 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 376, మహిళలు 148 మంది ఓటు హక్కు (75.5 శాతం) వినియోగిం చుకున్నారు.పిఎస్ 45 లో పురుషులు 405, మహిళలు 190 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 369, మహిళలు 88 మంది ఓటు హక్కు (76.71శాతం) వినియోగించుకున్నారు.

## కెపిహెచ్బి నాలుగో ఫేస్ వినాయక దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో గల శ్రీ వినాయక దేవాలయం లో శివ పార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శివరాత్రి సందర్భంగా కళ్యాణం అనంతరం ఊరేగింపు, పండ్లు పంపిణీ, లింగోద్భావ కార్యక్రమం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలయ కమిటీ నిర్వాహకులు శేఖరరెడ్డి, కోదండ రామయ్య, అడుసుమలి వెంకటేశ్వరరావు, కల్యాణ వర్మ, బాలు, అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కెపిహెచ్బి కాలనీలోని శ్రీ కంచి కామకోటి పీఠము వారి శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో శివాలయం చైర్మన్ పి వి.శ్రీరమణ ఆహ్వానం మేరకు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే చైర్మన్ పివి శ్రీరమణతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం శివుడికి అత్యంత ఇష్టమైన రోజు శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో జాగారం తో వేడుక చేసుకుంటారనీ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. అదేవిధంగా శివుడు మహా తపస్వి, లోక క్షేమం కోసం చేసే తపస్సు అది ఏ మంచి పని అయిన దీక్ష తో ఓ తపస్సులా ఆచరించాలని దేనికి చలించరాదని ఈ విశిష్టతనే శివతత్వం బోధిస్తుందని అన్నారు. శివ శబ్దం మంగళాత్మకం అని అందుకే శివుడు అనే పేరు ఎన్నో శుభాలను సూచిస్తుంద నీ తెలియజేశారు.

## క్రీడా పోటీల ద్వారా పిల్లల్లో పోటీ తత్వం పెరిగి లక్ష్యం వైపు పరిగెడతారు: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పోటీ తత్వం పెరిగి లక్ష్యం వైపు పరిగెడతారని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురు వారము కె . పి . హెచ్.బి కాలనీ డివిజన్ 9వ ఫేజ్ గ్రౌండ్ లో తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో పట్టు సాధించాలని క్రీడా పోటీల ద్వారా పిల్లల్లో పోటీ తత్వం పెరిగి లక్ష్యం వైపు పరిగెడతారని అన్నారు. అంతేకాకుండా యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడలతో వారి పట్ల ఆసక్తిని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్, గోపి, నారాయణరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ రావు ఆసుపత్రిలో డెర్మాటలజీ ఈఎన్‌టీ ఉచిత వైద్య శిబిరం...

- ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంట వరకు...
- హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో మార్చి రెండవ తేదీ ఆదివారం ఉదయం ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు ఓ ప్రకటన లో తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు.ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఏ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సి టి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ 2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్షలు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్యవేక్షిస్థారన్నారు. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేశారు.ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో జరుగుతుందని డాక్టర్ యోబు తెలియజేశారు.

## నేడు శంకర్‌పల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

**శంకర్‌పల్లి తెలుగు వెలుగు ఫిబ్రవరి 27:** నేడు శంకర్‌పల్లి మండల కేంద్రంలో తాత్కాలిక నూతన పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఉదయం గం. 11 లకు రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, నార్సింగ్ ఏసిపి వెంకట రమణ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్నారని పట్టణ సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపాన గల అంబేద్కర్ భవన్ లోకి పోలీస్ స్టేషన్ ను మార్చబడిందని తెలియజేశారు. నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తి అయ్యే వరకు అంబేద్కర్ భవన్ లో పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు గమనించగలరని సీఐ కోరారు.



# ప్రకాష్ నగర్ అభివృద్ధికి నిలువుటద్దం..!













### ● ప్రజా సేవ చేయడంలో ఉన్న తృప్తి దేనిలో ఉండదు గంగారం సంగారెడ్డి ● ప్రకాష్ నగర్ ప్రజలు ఐదుసార్లు అధ్యక్షుడిగా చేశారు...

### ● అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే కాలనీ అభివృద్ధి... సంగారెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి గున్నాల అనిల్ రెడ్డి:** ప్రజ శ్రేయస్సును కోరుకునే ఎంతటి వ్యక్తి అయినా సరే ప్రజల గుండెలో గూడు కట్టుకుంటాడు. ప్రజల మనిషిగా పేరు తెచ్చుకుంటారు.గ్రామ పెద్దలు నిస్వార్థంగా సేవ చేస్తే ఆ గ్రామము అభివృద్ధి చెందుతుంది. ప్రకాష్ నగర్ కాలనీ కూడా ఈ కోవకు చెందిందని చెప్పవచ్చు. అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతోటే ప్రకాష్ నగర్ కాలనీ అభివృద్ధి చేయగలిగానని ప్రకాష్ నగర్ మాజీ అధ్యక్షులు గంగారం సంగారెడ్డి అన్నారు. ప్రజాసేవ చేయడంలో ఉన్న తృప్తి మరి ఏ దానిలో ఉండదని గంగారం సంగారెడ్డి తెలుగు వెలుగు ప్రతినిధితో ఇష్టాగోష్టిగా తన అభిప్రాయాన్ని తెలిపారు. నేను చేసే సేవను చూసి తనకు ప్రకాష్ నగర్ కాలనీ ప్రజలు ఐదుసార్లుగా ఎన్నికల్లో గెలిపించి అభిమానాన్ని చాటుకున్నారని అభిప్రాయపడ్డారు. ఎన్నికలు అంటే అంత ఆశ మాస ఏమీ కాదు ప్రజలు ఓటు వేసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు విశ్వాసంగా కాలనీకి సేవ చేయడం వల్లనే కదా ప్రజలలో అంతా ఆధారాభిమానం ఉందన్నారు. 2014లో ప్రకాష్ నగర్ కొత్త కుంట చెరువు అభివృద్ధికి ముఖ్యంగా బతుకమ్మ పండగ ను దృష్టిలో పెట్టుకొని మహిళలు ఇబ్బందులు పడకుండా నాలుగు లక్షల రూపాయలతో చెరువుకు మెట్ల నిర్మాణం చేయించడం జరిగిందన్నారు. కాలనీలో తాగునీటి ఎద్దడి లేకుండా మంజీర పైప్లైన్ నిర్మాణం కోసం 36 లక్షలతో స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ సహకారంతో శాశ్వత నీటి పరిష్కారం చేయడం జరిగిందన్నారు. కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయం కోసం ఆరు లక్షలు కాలనీ ప్రజల సహకారంతో అదే విధంగా అభయ ఆంజనేయస్వామి నిర్మాణం కోసం 26 లక్షల దాతల సహకారంతో గుడిని ఏర్పాటు చేసుకున్నాం. అదేవిధంగా రోడ్లు , డ్రైనేజీ , విద్యుత్ స్తంభాలు,




విద్యుత్తు లైట్లు సీసీ కెమెరాలు. కాలనీలో నాలుగు బోరు బావులు వేయించడం జరిగింది.

**తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర..** తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు కోసం టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షు లు చంద్రశేఖర రావు నేతృత్వంలో ఆయన పిలుపుమేరకు తెలంగా ణ రాష్ట్రాన్ని ఏర్పాటు విషయం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో కేసులు కూడా తమపై పెట్టారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# అనుమానాస్పద మృతి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గురువారం రోజున తేదీ 27/2/25 నాడు ఉదయం అందాజా 8:00 35 నిమిషాల సమయం నా సాహసిపేట్ పట్టణంలో గల ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన గల ప్రహరీ గోడ ప్రక్కన ఒక మహిళ బట్టలు లేకుండా తలకు తీవ్రత గాయమై నగ్నంగా పడి చనిపోయి ఉండగా నంది కంది గ్రామానికి చెందిన ఆమె అని తెలిసి గ్రామస్తులకు తెలుపగా గ్రామస్తులు వెంటనే ఆమె తమ్ముడైన చెట్టు కింద మల్లేశం తండ్రి అంజయ్య వయస్సు 31 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి ఫోటోగ్రాఫర్ ఆర్.ఓ నివాసం వెంకటాపూర్ గ్రామము సాహసిబి మండలం అనునాతడు వచ్చి చూడగా మృతురాలు తన అక్క సార చిన్న లక్ష్మి భర్త అంజయ్య వయస్సు 39 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి కూలి పని నివాసము నది కంది గ్రామము సదాశివ్పేట్ అను ఆమె అని తెలిసినది ఆమె తన కూతురు శిరీష దగ్గరకు గత నాలుగైదు రోజుల క్రితం అనంతసాగర్ పోయి నిన్న తేదీ 26 2 000 25 నాడు తన కూతురు శిరీషతో కలిసి అనంతసాగర్ నుంచి సాహసిపేట్ కు వచ్చి కూరగాయలు తీసుకొని అను సగర ఆటో ఎక్కి ఎక్కించి అనంతరం తన గ్రామానికి నందికొందిపోయి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఏదో పని ఉన్నదని తన భర్తకు చెప్పి తిరిగి సదాశివ్పేట్ కు వచ్చి ఇక్కడ హత్యకు గురై నగ్నంగా పడి ఉన్నది గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చు ఇట్టి విషయమై శ్రీ ఎం మహేష్ కుమార్ గౌడ్ సదాశివపేట పోలీస్ ఇన్స్పెక్టర్ కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది

# రంజాన్ పండుగ క్యాలెండర్ను ఆవిష్కరించిన బండి రమేష్ ....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంజాన్ పర్వదిన క్యాలెండర్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, యాదగిరి, అస్లాం ,అరుణ్, పర్వేజ్ ,అశోక్ , అజాజ్, బాలరాజు ,తామస్, పాల్గొన్నారు.

# తల్లికి వందనం గాలికి - అటకెక్కిన సూపర్ సిక్స్: మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (రాజమహేంద్రవరం, అనపర్తి):** గడిచిన తొమ్మిది నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార కూటమి ప్రభుత్వం ఏదోరకంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నేతల మీద అక్రమ కేసులు బనాయించడంతో పాటు అర్ధరాత్రి పూట ఇళ్లకు వెళ్లి మహిళలను సైతం బెదిరిస్తున్నారని మండిపడ్డారు.ఏం చేసిన చెల్లుతుందన్న ధోరణిలో వైయస్సార్సీపీ తరపున గొంతు కలిపిన ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెడుతున్నారని జక్కంపూడి ఆక్షేపించారు.గడిచిన నెల రోజుల్లో వల్లభనేని వంశీ, పోసాని కృష్ణ మురళీ అక్రమ అరెస్టుల ద్వారా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తల్లికి వందనం గాలికి వదిలేసిందని,సూపర్ సిక్స్ ను పూర్తిగా అటకెక్కించిందని రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ వైఫల్యాల నుంచి డైవర్షన్ కోసం నిత్యం ఏదో ఒక అంశాన్ని వెదుక్కుని దానిమీద ఓ రెండు వారాల పాటు నడిపించడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. కొత్త బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న తరుణంలో అది ప్రజారంజకంగా లేదు కాబట్టి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు అద్దం పట్టేటట్టు బడ్జెట్ కనిపించలేదు కాబట్టే డైవర్షన్ కు పాల్పడుతున్నారని రాజా తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం తెరలేపిన కొత్త సంస్కృతి, సాంప్రదాయంతో రేపు మళ్లీ అదే బోనులో మీరు నిలబడాల్సి ఉంటుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని రాజా హెచ్చరించారు. ప్రభుత్వం మీద ప్రజల్లో ఇంత తీవ్రమైన స్థాయిలో వ్యతిరేకత ఎప్పుడూ చూడలేదన్నారు. గద్దెనెక్కించిన ప్రజలే ప్రభుత్వాన్ని గద్దె దించే కార్యక్రమం చేస్తారని, ప్రజలు తిరుగుబాటుకి సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా స్పష్టం చేశారు.

# పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మహాశివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని పలు ప్రాంతాలలో సంగారెడ్డి మండలంలోని మక్త అల్లూరు, జోగిపేట్ లోని శివ పార్వతమ్మ దేవాలయం, పటాన్ చెరువులోని ఉమామహేశ్వర దేవాలయాలలో జరిగిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంకరాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంధిగా రాజు, గౌరవ సలహాదారులు అనిశెట్టి జయప్రకాష్, యావాపురం శివప్రసాద్, జిల్లా యువజన అధ్యక్షుడు బుగ్గన్నగారి మల్లికార్జున్, అరవింద్ కుమార్







# శివ భక్తులకు అన్నదానం చేసిన సద్దాం హుస్సేన్ దంపతులు

**హనుమకొండ, ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** వేలేరు మండలంలోని రుద్ర రామేశ్వర దేవస్థానంలో గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి, వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ దంపతులు శివస్వాములకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా శివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు హక్కును ఉపయోగించుకున్న మంత్రులు..





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఓటు హక్కును పలువురు మంత్రులు ఉపయోగించుకున్నారు, సాయంత్రం 04 గంటల వరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఓటింగ్ 53.05% శాతం, ఉపాధ్యాయ ఓటింగ్ 69.25% నమోదైనట్లు ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్ లకు అధికారులు సీల్ చేశారు.

# చేనేత హస్తకళలను ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** విభిన్న రూపాల్లో సంప్రదాయాలను దాటే చేనేత హస్తకళలను అందరూ ప్రోత్సహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆర్ఇసి రోడ్డులో గల తార గార్డెన్స్ లో గురువారం ఏర్పాటు చేసిన “చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ , హ్యాండిక్రాఫ్ట్ ప్రదర్శన, అమ్మకం స్టాల్స్ లను ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత హస్త కళలు పురాతనమైనవన్నారు. . ప్రదర్శన ఉంచిన ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుందనీ, ప్రతి ఒక్కరూ ప్రదర్శనను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,సింగారపు రవి ప్రసాద్,నాయకులు రఘుపాల్ రెడ్డి,పవన్ కుమార్ మరియు చేనేత హస్తకళల నిర్వాహకులు, తదితరులు, ఉన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
28 ఫిబ్రవరి 2025





## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** కరీంనగర్ లోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. డాక్టర్ స్ట్రీట్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్ ను, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల గుర్తింపు కార్డు పరిశీలించి లోపలికి అనుమతించాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్న పటాన్‌చెరు యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, పటాన్‌చెరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్న యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది అని, ప్రతి పట్టభద్రుడు తప్పకుండా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యువత సమాజ మార్పుకు కీలక భూమిక పోషించాలనే సంకల్పంతో, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు పాల్గొనాలని సూచించారు.

## సంగారెడ్డి జిల్లాలో పోలిస్ చట్టం: ఎస్ పి రూపేష్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల ఒకటో తేదీ నుండి ముప్పై ఒకటో తేదీ వరకు పోలిస్ చట్టం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆ జిల్లా ఎస్ పి రూపేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టకూడదని అన్నారు. ఎవరైన అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## చిట్యాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ సంపత్ రావు

**చిట్యాల, ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా . ఈ మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఏలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. వారి వెంట.సిఐ మల్లేష్.ఎస్ఐ శ్రావణ్ కుమార్.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# కొత్త కుంట చెరువుల సుందరీ కరణ...



**● చెరువు అభివృద్ధి కోసం దత్తత తీసుకున్న యునైటెడ్ వే ఎన్జీవో... ● చెరువు చుట్టుపక్కల 3500 వివిధ రకాల వృక్షాలు 21 రకం పక్షులు,.. ● చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ● పచ్చదనం పరిశుభ్రత వైపుగా చెరువు అభివృద్ధి...**





నాడు





నేడు





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి గున్నాల అనిల్ రెడ్డి:** ఒకప్పుడు సాగు నీరు మరియు తాగు నీరు అందించిన చెరువులు, నేడు ఆ చెరువులో చుట్టుపక్కల కాలనీలు అపార్ట్మెంట్లు ఏర్పడడంతో కాంక్రీట్ జంగిల్ గా మారింది. చెరువులో గుర్రపు డెక్క ,మురికి నీరు చేరడంతో ఆ నీరు కనీసం వాడకడానికి కూడా పనికిరాకుండా పోయింది, దీంతో దోమల వృత్తి చెంది దుర్వాసనతో వేద జల్లుతుంది. భరించలేని కంపు కాలనీలల్లో ప్రజలు ఉండలేని దుస్సాయ స్థితి ఏర్పడింది. 2022 సంవత్సరంలో ఓల్డ్ ఆఫీస్ పేట్ ప్రకాష్ నగర్ కొత్త కుంట చెరువును యునైటెడ్ వే హైదరాబాద్ అనే ఎన్జీవో సంస్థ దత్తత గా తీసుకుంది. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క చెత్తచెదారం నిండి దుర్వాసనతో ఉన్న చెరువును సుందరీ కరణ చేయాలన్న సంకల్పంతో ఈ చెరువును పచ్చదనంతో పరిశుభ్రంగా చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకురావాలని అనుకుంది ఆ సంస్థ. దత్తత తీసుకున్న తరువాత పేరుకుపోయిన చెత్తను, గుర్రపు డెక్కను, మురుగు నీటి శుద్ధి కి శ్రీకారం చుట్టింది. **ఆహ్లాదకరంగా మారిన చెరువు...** కొత్త కుంట చెరువు చుట్టు పక్కల ఆక్సిజన్ అందించే 3500ల వృక్షాలను, వాకింగ్ ట్రాక్ నిర్మాణము, 21 రకాల పక్షులు, నాలుగు రకాల చేపలు, తాబేలను ఈ చెరువులో పెంచుతున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా చుట్టూ ప్రహరీ నిర్మాణం గేటు సురక్షితంగా ఉండేందుకు సెక్యూరిటీ కార్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ చెరువు అభివృద్ధి లో ప్రధానంగా జీ హెచ్ ఎం సి, జెన్పాక్ట్ ప్రైవేట్ సంస్థ సహకారంతో నీటిపారుదల శాఖ అధికారులు ఎమ్మెల్యే కార్పొరేటర్ యునైటెడ్ వే, చుట్టుపక్కల కాలనీ ల సంక్షేమ సంఘాలు అపార్ట్మెంట్ అసోసియేషన్ ల ప్రోత్సాహంతో చెరువు సుందరీ కరణ చేపట్టడం జరిగిందని యునైటెడ్ వే హైదరాబాద్ బోర్డ్ మెంబర్ కిరణ్ మై పెండ్యాల, సీఈవో రేఖ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# కొత్త కుంట చెరువుకు కొత్త సొగసులు: ఎమ్మెల్యే గాంధీ







**● చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** యునైటెడ్ వే ఎన్జీవో సంస్థ నిధుల సహకారంతో వాకింగ్ ట్రాక్ , చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ లతో సరికొత్త రూపురేఖలు సంతరించుకున్న ప్రకాష్ నగర్, ఓల్డ్ హాఫీజ్ పేట్ లోని కొత్తకుంట చెరువును ప్రజల అవసరార్థం అభివృద్ధి చేపట్టడం జరిగిందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కొత్త కుంట చెరువును కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. ఎన్జీవో సంస్థలు సమాజ బాగు కోసం ముందుకు రావడం హర్షించ దగ్గ విషయమని ఈ సందర్భంగా కొన్ని యడారు. ఒక చెరువును అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వానికి కోట్ల రూపాయలతో కూడుకున్న విషయమని అలాంటి దానిని జెన్ ప్యాక్ ప్రైవేట్ సంస్థ ముందుకు వచ్చి చెరువుల సుందరి కరుణ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ద్వారా చెరువులను దత్తతగా తీసుకొని ఆదర్శమైన చెరువుగా తీర్చిదిద్దడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి కోసం 100 కోట్లు ఖర్చుపెట్టిన నేడు మళ్లీ యధావిధి స్థితిలోనే ఉన్నాయని కోట్లాది రూపాయలు వృధా అయ్యాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ఎన్జీవో ఆర్గనైజేషన్ జెన్ ప్యాక్ ప్రైవేట్ సంస్థలు మనతోపాటు సమాజాన్ని బాగుచేద్దామన్న దృఢ సంకల్పంతో చెరువుల అభివృద్ధిని చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని 64 చెరువులు ఉన్నాయని వాటిని దత్తతగా తీసుకొని అభివృద్ధి చేస్తే రాబోయే తరాలకి చెరువులను పరిచయం చేసిన వారం అవుతా మన్నారు. చెరువు చుట్టూ దేవత వృక్షాలు నేరేడు మారేడు ఉసిరి మామిడి వంటి చెట్లను పెంచాలని సూచించారు. వీటితోపాటు శ్రుగంధమైన పువ్వుల మొక్కలు పండ్ల వృక్షాలు పెంచాలనరు. వృక్షాలను పెంచడం వల్ల అవి మనలను కాపాడుతాయని ఈ సందర్భంగా తెలియపరిచారు. కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఆఫీస్ పెట్ డివిజన్లోని కొత్త కుంట చెరువు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో ఆర్గనైజేషన్ జన్ ప్యాక్ ప్రైవేట్ సంస్థ లు ముందుకు వచ్చి చెరువుల అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. రోజురోజుకు కాలనీలు పెరిగిపోవడం వల్ల ఆ నీరంతా చెరువులో కలిసితం కావడంతో మురుగునీరుగా చేరుతుందని ఇలాంటి తరుణంలో చెరువు సుందరీ కరణ చేయడం చెరువు చుట్టూ పచ్చదనం పరిశుభ్రత ఎన్నో జీవరాసులకు నీటిని అందించినవారు అవుతున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ నలిని, జెన్ ప్యాక్ ప్రైవేట్ సంస్థ ఉపాధ్యక్షుడు సంజీవ్ భాటియా రాధాకృష్ణన్ పటేల్ యునైటెడ్ వే హైదరాబాద్ బోర్డు మెంబర్ కిరణ్ మై పెండ్యాల ,సీఈఓ రేఖ శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల శ్రీనివాస్ యాదవ్ ధాత్రి నాథ్ గౌడ్ ,కర్ణాకర్ గౌడ్, యాదగిరి గౌడ్, లక్ష్మారెడ్డి ,కృష్ణా ముదిరాజ్ సంగారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## బీఎస్ఏ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్‌గా కుంభాల రవీందర్ నియామకం




**హైదరాబాద్ ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర సెలక్షన్ కమిటీ కమిటీ మెంబర్ గా ఎన్నిక ఈ మేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ నియమించారు. హైదరాబాద్ లో నేషనల్ ఆఫీస్ లో రవీందర్ ను శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మార్చి 25న మహారాష్ట్ర పూణేలో నిర్వహించే 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌ఇండియాలోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ గోవా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారుగా 500 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్కి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు మహాత్మా జ్యోతీరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం సేవారత్న సాహిత్య రత్నతో పాటు అనేక రంగాలకు చెందిన సామాజిక ఉద్యమకారులు సంఘ సేవకులకు కవులు, రచయితలు గాయకులకు అవార్డులు ను ప్రదానం చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 9959201086 లో సంప్రదించాలని ఆయన కోరారు. బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణకు గుర్రాల శ్రీనివాస్ ను రవీందర్ ను ఎంపిక చేసిన వీరికి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి పాలనలో పరాకాష్టకు కక్షసాధింపు చర్యలు

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు)::-** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కక్షసాధింపుల్లో మాత్రం సఫలం అవుతోందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. గురువారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఓ రాజకీయ పార్టీ కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనీసం ప్రాథమిక విచారణ చేయడాకుండా రాత్రికి రాత్రే పోసానిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. 26వ తేదీ రాత్రి అరెస్ట్ చేసి నోటీసులో మాత్రం 27వ తేదీ రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎలా పేర్కొంటారన్నారు. కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపుల కోసం వ్యవస్థలను వాడుకుంటోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. పోలీసుల తీరుపై సాక్షాత్తూ హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమని తెలిపారు. 9 నెలలుగా పాలనలో వైఫల్యం చెందుతున్న కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమిలోని పార్టీలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు నమోదు చేస్తూ.. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతూ కక్షసాధింపు చర్యలకు పరాకాష్టకు చేరుస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయని హెచ్చరించారు.

## పైప్లైన్ లీకేజీ వల్ల నీటి సరఫరాకు అంతరాయం



**పులివెందుల ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** పులివెందుల మున్సిపాలిటీకి మంచినీటిని సరఫరా చేసే నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద పైప్లైన్ లీకేజీ కారణంగా పులివెందుల పట్టణంలోని కొన్ని కాలనీలకు నీటిని సరఫరా చేయలేమని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని భాకరాపురం నగరిగుట్ట క్రిస్టియన్ లైన్, సీయోను పురం అహోబిలాపురం శ్రీనివాస థియేటర్ వెనుక వైపు తదితర ప్రాంతాలకు గురువారం ,శుక్రవారం నీటి సరఫరాను చేయలేమన్నారు. దీనిని ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలి అన్నారు. అత్యవసరం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని ఆయన పేర్కొన్నారు. పైపులైన్ పనులు పూర్తి అవ్వగానే ఈ ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తామన్నారు.

## పురుషామృగ వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి

**తిరుపతి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం కామాక్షి సమేత శ్రీ సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు.భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ దేవేంద్ర బాబు, ఏఈఓ శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.



## కమనీయం.. కామాక్షి త్రేతేశ్వర స్వామి కళ్యాణం



**రాజంపేట ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** పవిత్ర పుణ్యక్షేత్రమైన హత్యరాల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు కామాక్షి సమేత త్రేతేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున రాజంపేట తహసిల్దార్ పీరు మున్ని, అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు గన్నేసుబ్బనర్సయ్య నాయుడు దంపతులు ముత్యాల తలంబ్రాలను పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు. ముత్యాల తలంబ్రాలను పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన వారికి ఆలయ ఈవో కొండారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అదేవిధంగా ఉభయ దారులు కొమ్మి చంద్ర కవిత దంపతులు విమలమ్మ లు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు. వీరికి కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం కామాక్షి త్రేతేశ్వర స్వామి వారిని ప్రత్యేక అలంకరణలో కొలువుదిర్చి గజవాహనంపై కూర్చోబెట్టి వేద పండితులు పద్మనాభ స్వామి, గణేష్, శశిధర స్వామి లు మంత్రోచ్ఛరణాలు, మంగళ వాయిద్యాలు అశేష భక్తజన సందోహం నడుమ అడుగడుగునా స్వామి వారి కళ్యాణ ఘట్టాన్ని శివరాత్రి విశిష్టతను వివరిస్తూ సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. దీంతో శివ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. కళ్యాణ అనంతరం తాసిల్దార్ పీరు మున్ని, ఉభయ దారులు చంద్ర కవిత దంపతులు, గన్నే సుబ్బు నర్సయ్య నాయుడు దంపతులు కామాక్షి త్రేతేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు వీరు పేర్లతో ప్రత్యేక అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అత్తిరాల ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్లు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పూల నరసింహులు, ఉభయ దారులు, అత్తిరాల గ్రామ పెద్దలు, యువకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు మందరం, నారాయణ నెల్లూరు, పోలి, అప్పారాజుపేట అత్తిరాల కమ్మ పల్లె, పెనగలూరు చిట్వేలి చక్రం పేట, రాజంపేట ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో కనులారా తిలకించి పరవశించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మన్నూరు సిఐ ఆలీ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చవన శివ, రోహిత్, పూల బాలాజీ, డాక్టర్ కొత్తపల్లి కళాచంద్ర, పసుపులేటి చంద్రశేఖర్, తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఆర్ ఐ శేషం రాజు, అప్పారాజుపేట గ్రామ సర్పంచ్ అలివేలు, ఆమె భర్త కమలాకర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వీఆర్వో సుధాకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం ఒన్ టౌన్, ఫోర్త్ టౌన్, బెళుగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ మోసాలపై అవగాహన

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో పలు గ్రామాలు, పాఠశాలలో డిజిటల్ వాహనం ద్వారా చైతన్యం



**అనంతపురం ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతపురం ఒన్ టౌన్, ఫోర్త్ టౌన్, బెళుగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిల్లో ఆయా పోలీసులు ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన చేపట్టారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిల్లోని గ్రామాలు, పాఠశాలల్లో సైబర్ మోసాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. డిజిటల్ వాహనాల ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన చేశారు. నిరక్షరాస్యుల్లో సైతం అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా వీడియోలు చూయించారు. ముఖ్యంగా బీడిజిటల్ అరెస్టు ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ క్రిప్టో స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ క్రెడిట్ కార్డు ఫ్రాడ్ ఫ్రాడ్ పార్ట్ టైం జాబ్ టాస్క్ జాబ్ ఫ్రాడ్ లింక్ మెసేజీ ఫ్రాడ్... ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్పైరింగ్ మైండ్స్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన కార్యక్రమం




**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం ఇన్స్పైరింగ్ మైండ్స్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జె వి వి ఫౌండర్ డాక్టర్ బ్రహ్మిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మిరెడ్డి మాట్లాడుతూ అర్థము లేని చిక్కు ముడులు విప్పి ప్రజలకు సుఖమైన జీవితాన్ని అందించే సైన్స్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థిని విద్యార్థులపై ఉందన్నారు. దేశాన్ని మూఢనమ్మకాలు పట్టిపీడిస్తున్నాయని బలులు చేతబడులు వంటి వ్యవహారాలు సమాజానికి మంచిది కాదన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారికి ప్రజలు దూరంగా ఉండాలని వీరి వల్ల సమాజ పురోగతి ఆగిపోతుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీని వినాశానికి కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానమే దేశ ప్రగతికి సోపానం అని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో మేదోసంపత్తికి కొదవలేదని శాస్త్రీయ దృక్పథం పరిశోధనాసక్తి వల్లనే నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉందని వివరించారు. విద్యార్థి దశ నుండి వీటిని అలవర్చుకుని సమాజంలో మూఢనమ్మకాలకు శాస్త్రీయ కార్యక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించి వారి జీవన విధానంలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు మానవాళి అభివృద్ధికి విజ్ఞానం వికాసం ఏ విధంగా దోహదపడుతుందో గేయ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం డాక్టర్ బ్రహ్మిరెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**తొండూరు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు టి.బి ముక్తి పంచాయాత్ టీం ఆకస్మిక తనిఖీ చేసారు.టీం సభ్యులైన డాక్టర్ మహమ్మద్ తహ, డాక్టర్ శ్రావణ్ కుమార్ ఇప్పటివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నమోదయిన క్షయ వ్యాధి కేసుల సంఖ్య, చికిత్స పొందుచున్న వారి సంఖ్య, చికిత్స మధ్యలో ఆపివేసిన వారు,మరణించిన వారి వివరాలు, రోగులకు మందులు అందుతున్నాయా లేదా అని ఆరాతీశారు . 2030 నాటికి భారత దేశం నుండి క్షయ వ్యాదిని తరిమి వేయాలని భారత దేశాన్ని టి.బి ముక్త భారత్ గా తీర్చి దిద్దాలని క్షయ వ్యాధి లేకుండా చేయాలని, వ్యాధిగ్రస్తులుగా గుర్తించిన ప్రతి రోగికి మందులు ఆశా కార్యకర్త ద్వారా వంద శాతం డాట్స్ గా నియమించి అందరికీ చికిత్స అందిస్తూ రోగులకు పోషాకాహారము తీసుకొనేలా అవగాహన కల్పించి స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పోషకాహారం లబించు లాగ చూడాలని వారు తెలిపారు, క్షయ వ్యాధి కి సంబంచిన రికార్డులు, నివేదికలు పరిశీలించారు. గళ్ళ పరీక్ష చేయు విధానము గూర్చి పరిశీలించారు. క్షయ వ్యాధి లేని భారత దేశం మన లక్ష్యం అని తెలియ చేసారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ ఆరిపుల్లా, డాక్టర్ రేష్మా, ఫార్మసిస్ట్ ఓబులేసు, సి. హెచ్. ఓ లు సోమేశ్వరి,ప్రసన్న,సాయి దివ్య పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ప్రాణాలు వదిలిన గొప్ప దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్ అని ఆయన స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు. గురువారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో స్థానిక కార్యాలయం నందు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్,సీఐటీయూ కార్యదర్శి రాఘవ, డివైఎఫ్ఐ సభ్యులు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# ఏం అర్హతతో నీవు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శించావు

- పవన్ పేరు పలికే అర్హత నీకు ఉందా?
- ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటి నుంచి మీ మతిభ్రమించిందా,
- జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాజీ



**చిట్వేల్ ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** మండల కేంద్రమైన చిట్వేలి జనసేన కార్యాలయంలో జనసేన మండల నాయకుడు మదాసు నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓబులవారిపల్లి మండలం వై కోట సమీపంలోని శేషాచలం అడవుల్లో జరిగిన ఏనుగుల దాడి ఘటనపై కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడిన తీరును ఆయన తప్పు పట్టారు. ప్రభుత్వ తప్పిదం వల్లే ఏనుగులు సంచరించాయన్నడం విజ్ఞత కోల్పోయి మాట్లాడడమేనన్నారు. ఏనుగులు వాటి ఇష్టమైన చోట సంచరిస్తాయని అది ప్రభుత్వ తప్పిదం ఎలా అవుతుందని ప్రశ్నించారు. సంఘటన జరిగిన కొన్ని గంటల్లోనే ఎక్స్గ్రేషియాను బాధిత కుటుంబాలకు అందించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని. ఆ విషయంలో వైసిపి నాయకులు గానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ గాని సాటిగా నిలవలేరన్నారు. సంఘటన జరిగిన వెంటనే అసెంబ్లీ సమావేశాల నుంచి కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ను పంపించి వేశారన్నారు. వాస్తవాలు తెలుసుకున్న తర్వాతనే ఆయన అసెంబ్లీలో మాట్లాడారని చెప్పారు. పవన్ కళ్యాణ్ మాటల్లో ఎక్కడ ఎవరిని నిందించే విధంగా లేదన్నారు. సాధారణంగా అడవుల్లోకి అటవీశాఖ అధికారుల అనుమతితోనే వెళ్ళవలసి ఉందని. అలా కాకుండా అడ్డదారిన వెళ్లడం ఎర్రచందనం కేసుల్లో నిందితుడుగా ఉన్న రాజశేఖర కారణంగానే ఆ దారిన వెళ్లి ఉంటారని. పవన్ కళ్యాణ్ చెప్పారు అన్నారు. దాన్ని కొరముట్ల శ్రీనివాసులు రాజకీయం చేయడం తగదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా వైసిపి కి పేటెంట్ అని విమర్శించారు. అభం శుభం తెలియని ఎస్టీలు అని కొరముట్ల మాట్లాడడం తగదు అన్నారు. తాను అన్నేళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసి ఎంతమంది ఎస్టీలకు మేలు చేశారు. ఎన్ని ఎస్టీ కాలనీలకు రోడ్డు వేయించారు. లెక్క చెప్పాలని నాగేంద్ర నిలదీశారు .ఎమ్మెల్యేగా గెలిచిన ఏడు నెలల్లో అరవ శ్రీధర్ చరిత్ర సృష్టించారన్నారు. తమ నాయకుడితో మాట్లాడి గంటల వ్యవధిలోనే ఎక్స్గ్రేషియన్ మంజూరు చేయించిన ఘనత శ్రీధర్ కే దక్కుతుందన్నారు. ముక్కారూపానందరెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదన్నారు. వారు బాధితుల పక్షాన నిలచి మృతులకు 1.లక్ష రూపాయల ప్రకారం అంత్యక్రియలకు 20వేల ప్రకారం ఇంటికి వెళ్లి అందించారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని, హితవు పలికారు. అభివృద్ధిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జోగినేని మని, పగడాల వెంకటేష్ , మాదాసు నరసింహులు, మద్దెల వెంకటసుబ్బయ్య, పగడాల చంద్రశేఖర్, సుధీర్ రెడ్డి ,మద్దూరు మన్మధ , షేక్ రియాజ్, మాదాసు శివ, పగడాల శివ, గుర్రంకొండ మనీ ,పెద్దం గారి సాయి ,కొనిశెట్టి శివ ,కడుమూరు సుబ్రహ్మణ్యం, సువారపు నాగేశ్వరరావు ,దండు రమేష్, సువ్వారపు హరి ప్రసాద్, ఆనందల సాయి, పవన్ రాజు ,మలిశెట్టి ప్రణీత్, మాదినేని రాజా, సింగనమల శివ తదితరులు పాల్గొన్నారు.

# శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో రూపన గుడి వారి సహకారంతో అన్న ప్రసాద సేవ



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో కేతవరం గ్రామానికి చెందిన దివంగత రూపనగుడి పెద్ద వీరయ్య ధర్మపత్ని నాగమ్మల జ్ఞాపకార్థం కుమారుడు రూపనగుడి బాబయ్య ఉరఫ్ కొండ వీరి ధర్మపత్ని పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సునంద, మరియు దివంగత దత్తాపురం దస్తగిరి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని జిల్లెల్ల గుర్రమ్మ వారి కుమారుడు దత్తాపురం కిషోర్ బాబు మరియు ధర్మపత్ని ఖరీష్మా యుఎస్ఏ సహకారంతో అన్నప్రసాద సేవ ఏర్పాటు చేయగా, వెయ్యి మంది పైగా భక్తులు అన్న ప్రసాదములు స్వీకరించి దాతలు సుభిక్షంగా సలక్షణంగా ఉండాలని ఆ పరమేశ్వరుని ప్రార్థించారు. శివోహం అన్న ప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అన్నప్రసాద సేవను ఏర్పాటు చేసిన కొండ మరియు సునంద దంపతులను వారి కుటుంబ సభ్యులను ఆ పార్వతీ పరమేశ్వరుల కరుణాకటాక్ష వీక్షణములతో ఎల్లవేళలా కాపాడాలని వారికి దీర్ఘాయుష్షును అనంతశక్తిని అంగ బలాన్ని ఆర్థిక పరిపుష్టిని ప్రసాదించాలని ఆ జగన్మాతను ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తూ వారికి హార్దిక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద దాతలు రూపన గుడి బాబయ్య ధర్మపత్ని సునంద, కోట ఓబులరెడ్డి ఉపాధ్యక్షులు మొండెం విష్ణు నారాయణ ప్రధాన కార్యదర్శి ఎం సూర్యనారాయణ రెడ్డి కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి కార్యవర్గ సభ్యులు లింగారెడ్డి ఎల్ వెంకటేశ్వర్ రెడ్డి ఫోటోగ్రాఫర్ భాస్కర్ దేవానందం దంపతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మసీదుల వద్ద, ముస్లిం వీధులలో పారిశుధ్యం మెరుగుపరచాలి



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** మసీదుల వద్ద, ముస్లిం వీధులలో పారిశుధ్యం మెరుగుపరచాలని వైసీపీ మైనారిటీ నాయకులు నూరి, చాంద్ బాష కోరారు. గురువారం వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ మార్చి 2 వ తేదీ నుండి ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లిం ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో మరియు మసీదులు ఉన్నా ప్రాంతాల్లో పర్యటించి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఆ ప్రాంతంలో ప్రతి రోజూ శుభ్రంగా ఉంచాలని, మంచి నీరు ఉదయం 3 నుండి 6 వరకు ఇవ్వాలని, వీధిలైట్లు పరిశీలించి లేని, వెలగని చోట్ల కొత్తవి ఏర్పాట్లు చేయాలని కోరారు. మహమ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా, జిలాన్, ఇమ్రాన్, గఫార్, జాఫర్, చౌసేన్, షకీల్, హబీబ్, రఫీక్, నాయబ్ రసూల్, అల్తాఫ్, రామారావు, బహదూర్ పాల్గొన్నారు.

# ఓబులవారిపల్లిలో పోసాని కృష్ణ మురళిపై కేసు నమోదు

- అరెస్టు చేసిన పోలీసులు
- ఉత్కంఠ భరితంగా సాగిన అరెస్టు

పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పరామర్శ



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి రాయచోటి పోలీసులు హైదరాబాదులో ఉన్న కృష్ణ మురళి నివాసంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చి అరెస్టుకు రంగం సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు స్వయాన ఆయన సిబ్బందితో ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ చేరుకొని కృష్ణ మురళి అదుపులోకి తీసుకొని ఓలువారిపల్లిలో సినీ రచయిత సినీ దర్శకుడు నటుడు వైసిపి మాజీ ఏపీపీ డి చైర్మన్ సోఫా మురళీకృష్ణ ను అరెస్టు చేసి రైల్వే కోడూర్ సివిల్ జూనియర్ కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు వారి వివరాలు మేరకు గతంలో కృష్ణ మురళి పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు లోకేష్ లను అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కుటుంబ సభ్యుల పైన అసభ్యకరంగా మాట్లాడి నందుకు జనసేన కార్యకర్తలు జనసేన నేత జోగినేని చిన్న మనీ మూడు రోజుల క్రితం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ ప్రియాది మేరకు పోలీసులు స్పందించి సోపాన్ని కృష్ణమురలేని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు అంతేకాకుండా కడప చిత్తూరు పలమనేరు మదనపల్లి తదితర ప్రాంతాలలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో జనసేన టిడిపి నాయకులు సోఫా అని కృష్ణ మురళి పై కేసులు పెట్టినట్లు విచారణలో తేలింది ఏది ఏమైనా జనసేన నేత జోగినేని చిన్నమని మాట్లాడుతూ ఏ పార్టీ నాయకులైన అధికారంలో ఉన్న లేకపోయినా వ్యక్తిగత విషయాలు పై అలాగే కుటుంబ సభ్యుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే అర్హులేనని ఎవరని మనోభావాలు దెబ్బ తినకుండా ఎవరిని చిన్న చూపు చూడకుండా ఒకరిని ఒకరు గౌరపరుచుకోవాలని ఆయన అన్నారు జనసేన అయినా వైసీపీ అయిన బిజెపి అయిన టిడిపి అయిన ఏ పార్టీ కార్యకర్తలైన ఏ నాయకుడిపై కూడా వ్యక్తిగతంగా ఆరోపణ చేస్తే చట్టం ఎవరిని వదలదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు అధిక సంఖ్యలో వైసిపి నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాజీ జడ్పిటిసి వైసిపిమండల అధ్యక్షులు కొత్తలూరు సాయి కిషోర్ రెడ్డి కృష్ణారెడ్డి కోడూరు నుంచి అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు కార్యకర్తలు హాజరై సోఫాను మురళీకృష్ణ కు ఓదార్చి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

# సినీ నటుడు సోపాని కృష్ణ మురళిపై కేసు పెట్టిన జనసేన నేత జోగినేని మనీ



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపూడి గ్రామానికి చెందిన జనసేన రాయలసీమ కన్వీనర్ సీనియర్ నాయకుడు జోగినేని చిన్నమని మాట్లాడుతూ మా దేవుడు పవన్ కళ్యాణ్ మా నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు రచయిత సోపాని కృష్ణ మురళి పైన గత మూడు రోజుల క్రితం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు అంతే కాకుండా వ్యక్తిగతంగా కుటుంబ సభ్యుల పైన పార్టీలకు అతీతంగా ఎవరైనా ఏ నాయకుడైనా కార్యకర్త అయిన నోరు విప్పి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందని ఫస్ట్ తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఏ పౌరుడైన గౌరవించాలని మనం ఒకరిని ఉద్దేశపూర్వకంగా ఎప్పుడు మాట్లాడకూడదన్నారు జనసేన అయినా టిడిపి అయినా బిజెపి అయినా వైసీపీ అయిన ఏ నాయకుడైనా వ్యక్తిగతంగా ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడితే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన చట్టం తన పనితనం చేసుకుంటూ పోతుందని ఆయన హితోపలికారు

# పురపాలక సంఘం నుండి రావాల్సిన బకాయిలు త్వరితగతిన అందజేయాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గుత్తేదారులకు చెల్లించవలసిన బిల్లులు త్వరితగతిన అందజేయాలని గుత్తేదారులు కోరారు. గురువారం వారు ఈ విషయమై మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబరులో కమిషనర్ మల్లికార్జునను కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు టెండర్లు పిలువగా తాము పనులను దక్కించుకుని సకాలంలో పనులను పూర్తిచేశామని, ఆ పనులకు సంబంధించి సంవత్సరం రోజులైనా సాధారణ నిధుల నుండి సుమారు 12 కోట్ల రూపాయలు మరియు స్పెషల్ గ్రాంట్ నుండి మార్కెట్ నిర్మాణమునకు సంబంధించిన పనులకు సుమారు 13 కోట్ల రూపాయలు వెరసి మొత్తము సుమారు 25 కోట్లు రావాల్సి వుందని వివరించారు. అందువలన తాము ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుచున్నామని తెలిపారు. ప్రస్తుతం పూర్తిచేసిన పనులకు, ఇంక చేసే పనులకు సంబంధించి సియ్యంయస్ నందు నమోదు చేసే పనులు, ప్రీ ఆడిట్ సకాలంలో పూర్తిచేయడంలేదని, మరియు సియఫ్యంయస్ నందు సీనియారిటీ ప్రకారము బిల్లులు నమోదుకావడం లేదని, ఈ జాప్యం వల్ల చాలా ఇబ్బందికరముగా వుందని వివరించారు. గుత్తేదారులకు రావలసిన డిపాజిట్లు చెల్లించే విషయంలో కూడ ఫైల్స్ కనబడుటలేదని జాప్యం చేస్తున్నారని, తాము అప్పులుచేసి పనులకు పెట్టుబడి పెట్టామని తెలిపారు. కావున త్వరగా బిల్లులు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో తాము మూకుమ్మడిగా మున్సిపల్ ఆఫీసు ఎదుట ఆత్మహత్య చేసుకోవడానికి కూడా వెనుకాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారులు శ్రీధర్ రెడ్డి, సుధాకృష్ణార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగం రాలేదని యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య

**జమ్మలమడుగు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద యువకుడు ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై రైలు కింద పడి ఆత్మహత్యచేసుకున్నాడు విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మండలం కాకరవాడగ్రామానికి చెందిన దండే రాజ మహేంద్ర రెడ్డి కుమారుడు దండే హరీష్ రెడ్డి(28) ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై గురువారం తెల్లవారుజాము జమ్మలమడుగు రైల్వేస్టేషన్లో ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల రథోత్సవ కార్యక్రమం



**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2025 లో భాగంగా నేడు 7 వ రోజు స్వామి అమ్మవార్ల రథోత్సవం కార్యక్రమం ఉదయం 11 30 గంటలకు ప్రారంభం అయింది. స్థానిక ఎమ్మెల్యే, అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో హర హర మహాదేవ శంభో శంకర , ఓం నమః శివాయ నమ స్మరణతో భక్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈఓ, ఆలయ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్చి 1న ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

**రాజంపేట ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** రాజంపేట మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మార్చి 31వ తేదీ ఉదయం 10 గంటలకు రాజంపేట మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఉపాధి హామీ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వరప్రసాద్ ఏపీవో సాలయ్యలు తెలిపారు. ఈ ఓపెన్ ఫోరం సభకు పిడి వెంకటరత్నం ఏపిడిలు హాజరవుతారని వివరించారు. కావున మండలంలోని ఉపాధి హామీ క్షేత్రస్థాయి, సహాయకులు సాంకేతిక సహాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# పొదుపుతో ఆర్థిక సాధికారత: జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

**రాయచోటి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి "ఆర్థిక పొదుపు వారోత్సవాలు 2025" ప్రచార పోస్టర్లను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క అంశంతో ఫిబ్రవరి 24 నుంచి ప్రజల్లో అవగాహన కలిగే విధంగా ఆర్థిక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం అంశం "ఆర్థిక అక్షరాస్యత - మహిళల శ్రేయస్సు". సమాజంలో మహిళల బహుముఖ పాత్రను పరిగణనలోకి తీసుకుని వారికి ఆర్థిక అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. మహిళలు అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని కలెక్టరు పేర్కొన్నారు.





## హిందుస్థాన్ హార్డ్ వేర్, ప్లే వుడ్ అండ్ గ్లాసెస్ షాపును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని టి.సుండుపల్లె రోడ్డు నందు నూతనంగా నిర్మించిన ప్లే వుడ్ అండ్ గ్లాసెస్ షాపును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. మంత్రి షాపు నిర్వాహకులు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. హిందుస్థాన్ హార్డ్వేర్ ప్లే వుడ్ మరియు గ్లాసెస్ షాపు దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం



**యాడికి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** యాడికి మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ల లో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం, శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని ఇన్చార్జ్ ఏఈ రాజారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోనుప్పలపాడు సబ్ స్టేషన్లో శుక్రవారం మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా ఆ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడనుందని ఆయన తెలిపారు. రాయల చెరువు సబ్ స్టేషన్లో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న ఒదున ఆ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధించే ఈ అంతరాయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమ మద్యం పట్టివేత



**పులివెందుల ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** పులివెందుల మండల పరిధిలోని పెద్దారంగాపురం క్రాస్ వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేయడం జరిగింది. సదరు వ్యక్తి నుంచి 45 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని ఇన్స్పెక్టర్ ఎల్ చెన్నారెడ్డి తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని అమ్మడం నేరమని మరియు అక్రమమద్యానికి సంబంధించిన సమాచారం ప్రజలు ఎక్సైంజ్ అధికారులకు తెలియజేయాలని, సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు

## చందన గ్రామంలో రీ సర్వేలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

**యాడికి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** యాడికి మండల పరిధిలోని చందన గ్రామంలో జరుగుతున్న రీసర్వేని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, డిప్యూటీ సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి రూప్లా నాయక్ పరిశీలించడం జరిగినది రైతుల సమస్యల గురించి చర్చించడం జరిగినది ఈ సర్వే ప్రక్రియలో పాల్గొన్న సిబ్బందికి రైతుల సమక్షంలోనే రీ సర్వే ప్రక్రియ చేయాలని అలానే రైతులకు ముందుగానే వారి యొక్క పొలాల వద్ద జరుగుతున్న రీ సర్వే యొక్క సమాచారాన్ని తెరపాలని కోరారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ప్రతాపరెడ్డి రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ శ్రీ రాజ్ కుమార్, మండల డిప్యూటీ సర్వేయర్ శ్రీ శివ సాయి, మరియు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లు రైతులు పాల్గొనడం జరిగినది



## అటానమస్ ఫలితాలలో ఎస్సార్ఐటీ విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 2024–జనవరి 25 లో ఫస్ట్ బి.టెక్ మరియు ఎం.బి.ఏ ఫస్ట్ సెమిస్టర్ వారికి నిర్వహించిన అటానమస్ ఫలితాలలో విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఫలితాలలో సి.ఎస్.ఈ నందు నవ్య శ్రీ 9.67, మహాలక్ష్మి మరియు నజియా 9.59, నూర్ అర్షియా 9.56 ఈ.సి.ఈ లో సబీనా 9.56,సురేంద్ర 9.27, ఉన్నతి మరియు సిరిచందన 9.12,ఏఐ%ఎ% ఎంల లో సునంద మరియు వినీత 8.83, వాణి 8.68, హుస్సేన్ బాషా 8.51 సివిల్ నందు శివ గౌరీ 7.91, జస్వంత్ రెడ్డి 7.66, చిత్రనాథ్ 7.23 ఈఈఈ నందు జగదీశ్ 6.92 మరియు ఎం.బి.ఏ నందు షమిన్ మరియు పవిత్ర 9.00, సమద్ దస్తగిరి మరియు కరిష్మా 8.86, వరలక్ష్మి మరియు అభిలాష్ 8.71 శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలను దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి,హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

## వైఎస్ఆర్" జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే నవోదయం 2.0" ద్యేయం

● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** వైఎస్ఆర్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో.. సమూలంగా నటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ %ఎ% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోకలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా చుట్టూ చాలా జిల్లాల సరిహద్దు ప్రాంతాలను కలిగి వుండడంతో... ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత సూక్ష్మ దృష్టిని సారించాలన్నారు. నవోదయం 2.0పై డివిజన్, గ్రామస్థాయి సమావేశాలను వచ్చే నెల రోజుల్లోపు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై అన్ని అనుబంధ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి ఇక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబందిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను నాటుసారా రహితంగా మార్చే లక్ష్యంగా.. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు ఎస్హెచ్వోలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో ఎక్కువగా నాటుసారా తయారీ జరిగే అవకాశాలు ఉన్నాయని.. ప్రస్తుతం మనకున్న నిఘా, ఎన్ఫోర్స్ మెంట్ టీములు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీసు అనుబంధ శాఖలు.. పారదర్శకంగా, కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, జడ్పి సిఈఓ ఓబులమ్మ, ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, డిఐ పిఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న ముక్క వరలక్ష్మి

● ఆలయ అభివృద్ధికి 101016.. రూపాయలు విరాళం.. ఇస్తామని హామీ...



**చిట్వేలి ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం చిట్వేలి పట్టణం పాత బస్టాండ్ లో ఉన్న శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో శివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణోత్సవంలో గురువారం పాల్గొని కడప కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి. శివపార్వతులకు దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఒక లక్ష10 16 ఇస్తామని హామీ ఇచ్చారు ఆధ్యాత్మికంగా పేదలకు ఆపదలో ఉన్న వారికి మా ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా విరాళాలు అందజేయడం ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడం మొదట నుంచి ఇవి మేము సాంప్రదాయ బద్ధంగా కొనసాగుతుందన్నారు ముఖ్యంగా శివరాత్రి పర్వదినాన నియోజకవర్గ ప్రజలందరూ బాగుండాలని ఆ శివపార్వతులను కోరుకుంటున్నాం అన్నారు అంతే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి అంచలంచెలుగా ముందుకు సాగుతుందని ఇంకా ముందు ముందు అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల్లే కల్లా అన్నదానం మహా పుణ్యకార్యం

● అన్నదానం,గోపూజ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా పుణ్య కార్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహొత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహొత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంప్రదాయబద్ధంగా గోపూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అత్యంత ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.అన్నదాన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ జనసంద్రం,మధ్య సాగిన శ్రీ శ్రీ యన్నప్ప తాత బ్రహ్మ రథోత్సవం



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 27(తెలంగాణ తెలుగు):** మండల పరిధిలో,గోవిందవాడ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ యన్నే రంగనాథేశ్వర" యన్నప్ప తాత స్వామి"ఉత్సవ కార్యక్రమం నలుమూలల నుండి.చుట్టుపక్కల గ్రామ ప్రజలు అందరూ నడుమ పెద్ద ఎత్తున.ఘనంగా డోలు భజంత్రీలతో పూజా కార్యక్రమాలతో స్వామివారి రథోత్సవ అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. ప్రతియేట శివరాత్రి మరుసటి రోజు నుంచి శ్రీ యన్నప్ప తాత మహాశివరాత్రి ఉత్సవాలు.గ్రామ పెద్దలు.మరియు గ్రామ ప్రజలు.పెద్ద ఎత్తున నిర్వహించడం.ఆగ్రామ ప్రజల యొక్క ఆనవాయితీ. గురువారం ఉదయం 7:30 నుంచి 10:30 వరకు గంగజలం తెచ్చి, స్వామివారి విగ్రహాన్ని పల్లకిలో, ఊరేగింపు చేస్తూ,అభిషేకం చేస్తారు,రుద్రాభిషేకం చేసి విశేష పుష్క లంకరణ చేసి మహా మంగళ హారతి స్వామి వారికి ఘనంగా పెద్ద గజమాలతో చుట్టుపక్కల విచ్చేసిన గ్రామ ప్రజలందరూ స్వామి వారిని కోరికలు కోరుతూ మొక్కలు తీర్చుకుంటూ,గతంలో కోరిన కోరికలు మేరకు చిన్నపిల్లలకు మరియు పెద్దవారికి చక్కెర తూయించడంతో జరిగింది,అదేవిధంగా భారీ జనసంద్రోహం మధ్య అంగరంగ వైభవంగా డోలు భజంత్రీలతో,""సాయంత్రం 5:30 నుండి 6:30,వరకు శ్రీ శ్రీ యన్నప్ప తాత బ్రహ్మరథోత్సవం,"“ముందుకు సాగింది,మీ యొక్క కార్యక్రమంలో ఆరవ పీఠాధిపతి వెలుగొండ శ్రీశ్రీ గురు మహాలింగప్ప స్వామి, మరియు గోవిందవాడ గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందం,పెద్ద ఎత్తున మహిళామణులు,యువకులు,వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. రథోత్సవ ఉత్సవాల సందర్భంగా కనేకల్ సబ్ ఇన్స్పెక్టర్ నాగమదు, మరియు బొమ్మనహాల్ ఏఎస్సై, హనుమంత నాయక్,సిబ్బందితో, కలిసి చుట్టుపక్కల స్వామి దర్శనానికి నిమిత్తం వచ్చు ప్రజలను దృష్టిలో పెట్టుకొని సిబ్బందితో కలిసి,గట్టి భద్రత ఏర్పాటు చేశారు,

# అమెరికాలో ఘోర ప్రమాదం.. కోమాలో ఇండియన్ స్టూడెంట్..



**అమెరికా:**అమెరికాలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో భారతీయ విద్యార్థులు తీవ్రంగా గాయపడటం, మృత్యువాత పడటం వంటి ఘటనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 14న భారతీయ విద్యార్థిని నీలం షిండే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని.. ఐసీయూలో ఉందని అంటున్నారు.దీంతో... ఈ పరిణామంపై లోక్ సభ ఎంపీ సుప్రియా సూలే స్పందించారు. ఈ సందర్భంగా... తమ కుమార్తెను చూసేందుకు తల్లితండ్రులకు ఎమర్జెన్సీ వీసా మంజూరు అయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. నీలం షిండేది మహారాష్ట్రలోని సతార జిల్లా కాగా.. అమెరికాలో ఉన్నతవిధ్యను అభ్యసిస్తున్నారని అంటున్నారు.అవును... అమెరికాలో ఫిబ్రవరి 14న నీలం షిండే అనే భారతీయ విద్యార్థిని కారు ప్రమదానికి గురైంది. ఈ సమయంలో ప్రమాదం చేసిన కారు డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అంటున్నారు. ఈ విషయంపై స్పందించిన నీలం తండ్రి తానాజీ షిండే.. తమ కుమార్తెకు ప్రమాదం జరిగిందనే విషయం తమకు ఫిబ్రవరి 16న తెలిసిందని పేర్కొన్నారు.దీంతో.. నాటి నుంచి అమెరికా వీసా కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అయితే.. ఇప్పటివరకూ తమకు వీసా రాలేదని వాపోయారు. ఈ నేపథ్యంలోనే ఎన్ .సీ.పీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలె స్పందించి.. వీసా కోసం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహాయం కోరినట్లు తెలిపారు. ఈ సమస్యను కేంద్రం త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉంటే... కారు ప్రమాదంలో నీలం షిండే తీవ్రంగా గాయపడ్డారని.. ఇందులో భాగంగా ఆమె కాళ్లు, చేతులు విరిగిపోయాయని తెలుస్తోంది. ఇదే సమయంలో.. ఆమె తలకు బలమైన దెబ్బ తగలడంతో కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. ఈ సమయంలో ఆమె మెదడుకు ఆపరేషన్ చేసేందుకు ఆస్పత్రి వర్గాలు కుటుంబం అనుమతి కోరినట్లు చెబుతున్నారు.కాగా మాస్టర్ ఆఫ్ సైన్స్ విద్యార్థిని అయిన షిండే.. గత నాలుగు సంవత్సరాలుగా అమెరికలో ఉంటున్నారు. ప్రస్తుతం ఆమె చివరి తెలుస్తోంది.

# ఓటెత్తిన ఉత్తరాంధ్ర.. 86 శాతం పోలింగ్!


**ఉత్తరాంధ్ర :**ఏపీలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల ఓటర్లు తమ చైతన్యం చూపించారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరుగుతోంది. ఉద యం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 4 గంటల వరకు జరగనుంది. అయితే.. ఇక్కడ మధ్యాహ్నం 2 గంటల సమయానికే 86 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించు కున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటన చేశారు.ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు కీలక వ్యక్తుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. వీరిలో పాకాలపాటి రఘువర్మ ఏపీటీఎఫ్(ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) తరఫున పోటీలో ఉన్నారు. అలానే.. మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు పీఆర్ టీయూ తరఫున పోటీ చేస్తున్నారు. మరో ముఖ్య నాయకుడు కోరెడ్ల విజయగౌరి యూటీఎఫ్ నుంచి బరిలో



ఉన్నారు. మరో ఏడుగురు స్వంతంత్రులుగా కూడా పోటీ చేస్తున్నా.. ప్రధాన పోటీ మాత్రం ఈ ముగ్గురి మధ్యే కొనసాగుతోంది.ఇక, ఏపీటీఎఫ్ నుంచి బరిలో ఉన్న పాకాలపాటి రఘువర్మకు కూటమి పార్టీల్లో టీడీపీ, జనసేన మద్దతు ఇస్తున్నాయి. మరోవైపు.. ఇదే కూటమికి చెందిన బీజేపీ.. పీఆర్ టీయూ నుంచి బరిలో ఉన్న గాదె శ్రీనివాసుల నాయుడుకు మద్దతు ప్రకటించింది.(ఈ విషయ ంలో బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి మౌనం వహించారు). అయితే.. వైసీపీ ఇక్కడ ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. ఇదిలా వుంటే పోలింగ్ విషయానికి వస్తే.. టీడీపీకి చెందిన రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహా.. ఇతర నాయకులు ఉత్తరాంధ్రలోనే తిష్ఠ వేశారు. కూటమి అభ్యర్థిగా ఉన్న రఘు వర్మను గెలిపించాలని వారు విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో భారీ ఎత్తున ఓటింగ్ జరుగుతోంది. ఇతర రెండు గ్రాడ్యుయేట్ స్థానాలతో పోల్చుకుంటే.. ఉత్తరాంధ్రలో మధ్యాహ్నం 2 గంటలకే 86 శాతం పోలింగ్ నమోదు కావడంతో కూటమి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల పోలింగ్ సమయం ముగిసే నాటికి ఆశాభావంతో ఉన్నారు.

# ఐఐటీలో స్క్రీన్ పై పోలిర్న్!.. పిట్రోడా వ్యాఖ్యలకు స్ట్రాంగ్ రిప్లై వచ్చేసింది!

**రాంచీ:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఐఐటీ రాంచీ విద్యార్థులతో తాను వర్చువల్ గా ప్రసంగిస్తుండగా.. ఆ సమయంలో స్క్రీన్ పై ఎవరో అసభ్యకరమైన వీడియోలు ప్రదర్శించారని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు తీవ్ర సంచలనంగా మారాయి.ఫిబ్రవరి 22న మహాత్మగాంధీ ఔచిత్యంపై చర్చలో భాగంగా తాను రాంచీలోని ఐఐటీ విద్యార్థులతో వర్చువల్ మాట్లాడినట్లు శామ్ పిట్రోడా తెలిపారు. ఆ సమయంలో తమ కాన్ఫరెన్స్ ను ఎవరో హ్యాక్ చేశారని.. అనంతరం స్కీన్ పై అసభ్యరకమైన చిత్రాలను ప్రదర్శించారని.. ఫలితంగా తాను తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా... ఇది న్యాయమా.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించిన ఆయన... సంస్థలకు స్వయంప్రతిపత్తి ఉండటమే అసలైన ప్రజాస్వామ్యం అని తెలిపారు. అయితే... ఈ వ్యాఖ్యలపై కేంద్ర విద్యాశాఖ స్పందించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే న్యాయపరమైన సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఓ ప్రకటనలో తెలిపింది.అవును.. తాను రాంచీలోని ఐఐటీ విద్యార్థులతో వర్చువల్ మాట్లాడిన సమయంలో స్క్రీన్ పై అసభ్యకర చిత్రాలు ప్రదర్శించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన ఆరోపణలపై కేంద్ర విద్యాశాఖ సీరియస్ గా స్పందించింది. ఈ సందర్భంగా... అసలు రాంచీలో ఉన్నది ఐఐటీనే కాదని.. అది ఐఐఐటీ విద్యా సంస్థ అని తెలిపింది.ఇదే సమయంలో.. అసలు ఆయనను ఎలాంటి కాన్ఫరెన్స్ కు ఆహ్వానించలేదని ఆ విద్యాసంస్థ ధృవీకరించిందని తెలిపింది. దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థపై బురద చల్లేందుకు ఆయన ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది.కాగా... ఇటీవల చైనా విషయంలో భారత్ వైఖరిపై పిట్రోడా కీలక



వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. చైనాను శత్రువులా చూడోద్దని.. చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని.. ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దీనిపైనా బీజేపీ నేతలు ఫైర్ అయ్యారు.

# వైసీపీని కాపాడేసిన లేడీ మెంబర్.. !

**అమరావతి:**ప్రతిపక్ష వైసీపీలో లేడీ లీడర్లు చాలా మంది ఉన్నారు. అయితే.. అధికారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున రెచ్చిపోయిన వారు.. పార్టీ అధికారం కోల్పోయాక.. దాదాపు సైలెంట్ అయ్యారు. వాసిరెడ్డి పద్మ, పోతుల సునీత వంటి ఫైర్ బ్రాండ్లు పార్టీ నుంచి రిజైన్ చేశారు. ఇక, మాజీ మంత్రులు రోజా, తానేటి వనిత వంటి వారు అప్పుడప్పుడే మీడియా ముందుకు వస్తున్నారు. మిగిలిన వారిలో మేకతోటి సుచరిత సహా.. పలువురు సైలెంట్ అయిపోయారు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా వైసీపీకి బలమైన గళం అన్నట్టుగా వరుదు కళ్యాణి కనిప స్తున్నారు.నిన్న మొన్నటి వరకు ఆమె పేరు చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఇంకా చెప్పాలంటే.. వైసీపీలోనే సగం మందికి ఆమె ఎవరో కూడా తెలియదంటే ఆశ్చర్యం వేస్తుంది. కానీ, తాజాగా జరుగుతున్న



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన మండలిలో ఆమె విజృంభించారు. దీంతో ఒక్కసారిగా మీడియా పతాక శీర్షికల వరకు వరుదు కళ్యాణి ఎగబాకారు. మండలిలో బలమైన గళం వినిపించడతోపాటు.. ప్రభుత్వాన్ని పదే పదే ప్రశ్నించారు. ముఖ్యంగా గవర్నర్ ప్రసంగంలోని లోపాలను ఆమె ప్రశ్నించడంతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడినట్టయింది.ఉద్యోగాల కల్పనపై గవర్నర్ చేసిన ప్రసంగంలోని లోపాలను వాస్తవానికి సీనియర్ నాయకుడు.. బొత్స సత్యనారాయణ ప్రస్తావించాలని అనుకున్నారు. కానీ, ఆయన ఎఫెక్టివ్‌గా ప్రశ్నించలేక పోయారు. దీంతో మైకు అందుకున్న వరుదు కళ్యాణి.. సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా తెలుగు-ఇంగ్లీషు మీడియంపైన చర్చ వచ్చినప్పుడు.. మంత్రి నారా లోకేష్‌కు గట్టిగా బదులిచ్చారు. ఇక్కడ రాజకీయాలతో పనిలేకుండా.. ఒక సభ్యురాలిగా ఆమె చూపిన దూకుడు.. సంధించిన ప్రశ్నలు వంటివాటిని పరిగణనలోకి తీసుకుంటే.. వైసీపీకి బలమైన నాయకురాలు లభించినట్టు అయింది.వరుదు కళ్యాణికి నెటిజన్ల నుంచి బలమైన సపోర్టు తొలిసారి లభించడం ఇక్కడ విశేషం. నమస్తే మేడం మండలిలో మీరు మాట్లాడిన మాటలు మీరు చూపిన చొరవ మీరు చూపిన ధైర్య సాహసాలు,
మొత్తం వైయస్సార్సీపి క్యాడర్ కు మంచి బూస్ట్ ఇచ్చింది.
ఈరోజు నుంచి మేము మనస్ఫూర్తిగా మీ ఫ్యాన్ గా మారిపోయాను, అని నెటిజన్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
కేవలం నెటిజన్ల నుంచే కాదు.. సభలో కూటమి సభ్యుల నుంచి కూడా వరుదు కళ్యాణికి రాజకీయాలకు అతీతంగా గుర్తింపు లభించడం విశేషం. కూటమి పార్టీల్లోనూ వరుదుపై చర్చ సాగింది.

# 'తల్లికి వందనం' అమల్లో బిగ్ అప్డేట్ రైతులకు రూ 20 వేలు



**అమరావతి:**కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రవేశ పెట్టేందుకు సమాయత్తం అయింది. 2025-26 వార్షిక బడ్జెట్ రేపు (శుక్ర వారం) ప్రజల ముందుకు రానుంది. బడ్జెట్ లోసంక్షేమం - అభివృద్ధి కి ప్రాధా న్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇక, సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేయనున్నారు. ప్రధానంగా తల్లికి వందనం.. అన్నదాత సుఖీభవ పథకాలకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తున్నట్లు సమాచారం. అధికారులు ప్రతిపాదించిన లెక్కల ఆధా రంగా కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది.

రూ 3.25 లక్షల కోట్లతో..!ఏపీ ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను రేపు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతి పాదించనున్నారు. మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశ పెడతారు. అదే విధంగా వ్యవసాయ బడ్జెట్ ను అసెంబ్లీలో అచ్చెన్నాయుడు.. మండలిలో నారాయణ ప్రవేశ పెట్టనున్నారు. దాదాపుగా 3.25 లక్షల కోట్ల అంచనాలతో బడ్జెట్ ప్రతిపాదనలు ఉండే అవకాశం కనిపి స్తోంది. రేపు ఉదయం 9 గంటలకు ముం దుగా ఏపీ మంత్రివర్గం భేటీ కానుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే అవకా శం ఉంది. సుమారు 50 వేల కోట్ల అంచనాతో తో వ్యవసాయ బడ్జెట్ ఉంటుందని భావిస్తు రు. ఈ బడ్జెట్ లో కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటుగా అమరావతికి నిధుల కేటాయింపు కీలకంగా మారుతోంది.ఇక, సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ తల్లికి ఏడాదికి రూ 15 వేలు ఇవ్వాల్సి ఉంది. ఈ పథకం అమలు కోసం తాజా లెక్కల మేరకు 69.16 లక్షల మంది అర్హులుగా గుర్తించారు. ఒక్కో బిడ్డ కోసం తల్లుల ఖాతాల్లో ఏడాదికి రూ.15వేలు చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.10,300కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. మే నెలలో ఈ పథకం అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం పైన ప్రకటన చేసారు. ఈ పథకం ద్వారా ప్రతీ రైతుకు ఏటా ఇస్తామని చెప్పిన హామీ మేరకు రూ 20 వేలు ఇవ్వాల్సి ఉంది.రైతుల కోసంఅన్నదాత సుఖీభవ పథకం కోసం రాష్ట్రంలో అర్హత ఉన్న రైతుల సంఖ్య 53.58 లక్షలుగా అధి కారులు తేల్చారు. ఒక్కో రైతుకు రూ 20 వేలు చొప్పున చెల్లించేందుకు కావాల్సిన మొత్తం రూ 10,717 కోట్లు అవసరమని లెక్క వేసారు. పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే ఆరు వేలు మినహా యించటం ద్వారా ఒక్కో రైతుకు ఏడాదికి రూ 14 వేలు చొప్పున చెల్లించనున్నారు. ఇందు కోసం కావాల్సిన మొత్తం 7,502 కోట్లుగా తేల్చారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో చెల్లించేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసింది. ఇక, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని ప్రభు త్వం బడ్జెట్ శాఖల వారీగా కేటాయింపులు చేయనుంది.

# వీకెండ్లో హైదరాబాద్ టూ కాకినాడ నర్సాపూర్ వెళ్తున్నారా ? ఇది మీకోసమే..!




**హైదరాబాద్:**హైదరాబాద్ నుంచి ఏపీలోని కాకినాడ, నరసాపురానికి వెళ్లే ప్రయా ణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా వారాంతంలో ప్రయాణాలు చేసే వారికి ఇది ఉపయోగపడనుంది. హైదరా బాద్ నుంచి వీకెండ్ లో ఏపీలో సొంతూళ్లకువెళ్లే సాఫ్ట్ వేర్, ఇతర ఉద్యోగులు, సాధారణ ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే నాలుగు ప్రత్యేక రైళ్లను వివిధ తేదీల్లో నడపనుంది. వీటి వివరాలను అధికారులు ప్రకటించారు.చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్, కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి, అలాగే చర్లపల్లి నుంచి నరసాపూర్, నరసాపూర్ నుంచి చర్లపల్లి మధ్య ఈ ప్రత్యేక రైళ్లు మార్చి నెలలో వారాంతపు రోజుల్లో రాకపోకలు సాగించబోతున్నాయి. ఇందులో 07031 నంబర్ ట్రైన్ఈ నెల 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 4.30కి కాకినాడ టౌన్ కు చేరుకోనుంది.అలాగే 07032 రైలు మార్చి 2,9, 16,23, 31 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 6.55కు బయలుదేరే రైళ్లు ఆ మరుసటి రోజు ఉదయం 6.50కి చర్లపల్లి స్టేషన్ కు చేరుకుంటాయి. 07233 నంబర్ రైలు చర్లపల్లిలో ఈ నెల 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లోరాత్రి 8.15కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.50కి నరసాపూర్ చేరుకుంటుంది. అలాగే 07234 రైలు నరసాపూర్ లో మార్చి 2, 9,16,23,31 తేదీల్లో రాత్రి 8 గంటలకు బయలుదేరే రైళ్లు మరుసటి రోజు ఉదయం 6 గంటలకు చర్లపల్లికి చేరుకుంటాయి.చర్లపల్లి-కాకినాడ మధ్య ప్రత్యేక రైలుకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో రెండు వైపులా ఆగేలా స్టాప్ ఇచ్చారు. అలాగే చర్లపల్లి-నరసాపూర్ మధ్య రాకపోకలు సాగించే రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో రెండు వైపులా స్టాప్ లు ఇచ్చారు. అలాగే ఈ ప్రత్యేక రైళ్లలో స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

# శ్రీవారి భక్తులకు టీటీడీ అరుదైన అవకాశం..



**అమరావతి :**అమరావతి కేంద్రంగా టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు ఈవో శ్యామలరావు వెల్లడించారు. అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణా న్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టీటీడీ మార్చి నెలలో తిరుమల నిర్వహించే విశేష పర్వదినాల వివరాలను ప్రకటించింది.అమరావతి కేంద్రంగాఏపీ రాజధాని అమరావతిలో టీటీడీ శ్రీనివాస కల్యాణం నిర్వహణకు నిర్ణయించింది. మార్చి 14న వెంకటపాలెం లో ఉన్న టీటీడీ శ్రీవేంకటేశ్వర ఆలయంలో ఈ కల్యాణం కు ముహూర్తంగా నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాస కల్యాణం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చా రు.రెండు వారాలు గడువు ఉండ డంతో టిటిడి అధికారులు క్షేత్రస్థాయిలో శాఖల వారీగా పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కల్యాణం తిలకించేందుకు సీఎం చంద్రబాబుతో సహా మంత్రులు.. ప్రజా ప్రతినిధులు.. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు."తిరుపతి తొక్కిసలాట వెనుక - వారే కారణం, వాట్ నెక్స్ట్..!!"ప్రత్యేక ఏర్పాట్లువెంకటపాలెం ఆలయం వద్ద అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కల్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వ యం చేసుకోవాలని టీటీడీ ఉన్నతాధికారులు సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణ చేయాలని నిర్ణయించారు. అదే విధంగా హాజరయ్యే భక్తుల కోసం అన్న ప్రసాదాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇక..మార్చి నెలలో శ్రీవారి ఆలయంలో విశేష ఉత్సవాల వివరాలను టీటీడీ ప్రకటించింది.మే నెలలో ఉత్సవాలు?మార్చి 7న తిరుక్కచ్చినంబి శాత్తుమొర, ?9న తిరుశేఖరాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభించనున్నారు. ?10న మతత్రయ ఏకాదశి, ?13న తిరుమల శ్రీవారి తెప్పోత్సవాల సమాప్తి, ?14న కుమారధారతీర్థ ముక్కోటి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ?25న సర్వ ఏకాదశి.. ?26న అన్నమాచార్య వర్ధంతి నిర్వహించాలని నిర్ణయించారు. అదే విధంగా ?28న మాస శివరాత్రి, ?29న సర్వ అమావాస్య నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక..?30న శ్రీ విశ్వావ సునామ సంవత్సర ఉగాది, శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

# రోడ్డు మీద ఛాయ్ దుకాణం.. 73 ఏళ్ల ఆయన స్పెషల్ తెలిస్తే వావ్ అనేస్తారు

**మహారాష్ట్ర :**కొందరు సాదాసీదాగా కనిపిస్తారు. కానీ.. వారి గురించి తెలిసినప్పుడు ఆశ్చర్యానికి గురి కావటమే కాదు.. వారికి మించిన స్ఫూర్తిదాతలు ఇంకెవరు ఉంటారు? అనుకోకుండా ఉండలేం. ఇప్పుడు చెప్పే పెద్ద మనిషి వ్యవహారం కూడా ఆ కోవలోకే వస్తుంది. 73 ఏళ్ల లక్ష్మణరావును ఇప్పుడు చూస్తే.. ఓకే అనుకుంటారు. కానీ.. ఆయన పూర్వరంగం గురించి.. ప్రస్తుతం ఆయన ఉన్న స్థాయికి రావటం కోసం ఆయన పడిన శ్రమ చేసిన కష్టం గురించి తెలిసినప్పుడు మాత్రం వావ్ అనుకోకుండా ఉండలేరు. జీవితంలో ఆయన ఎదిగిన తీరు ఎంతో ఆసక్తికరంగానే కాక స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.నిత్యం ఏదో ఒకటి సాధించాలన్న సానుకూలతతో పాటు.. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవటం కోసం ఏ వయసులో అయినా ప్రయత్నం చేయొచ్చన్న విషయం లక్ష్మణరావును చూస్తే అర్థమవుతుంది. రోడ్డు పక్కన టీ కొట్టు



నుంచి ఫైవ్ స్టార్ హెూటల్ లో టీ కన్సల్టెంట్ గా ఆయన ప్రస్థానం ఒక ఎత్తు అయితే.. చదువు విషయంలో ఆయన చేసిన ప్రయత్నాలు.. సాధించిన విజ యాలకు అబ్బురపడకుండా ఉండలేం. మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతానికి చెందిన 73 ఏళ్ల లక్ష్మణరావు బాల్యాన్ని చూస్తే.. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో నడిచింది. పదో తరగతి చదివే వేళలో.. అప్పటి పరిస్థితుల కారణంగా చదువును మధ్యలో ఆపేశాడు. మిల్లు కూలీగా చేరాడు. ఆ మిల్లు మూతపడటంతో 1975లో ఢిల్లీకి మకాం మార్చాడు. అక్కడే ఒక హెూటల్లో కొంతకాలం పని చేశాడు.తర్వాతి కాలంలో ఫుట్ పాత్ మీద టీ దుకాణం.. పాన్ షాపును పెట్టాడు. అయితే.. జీవితంలోని ఏ దశలోనూ ఆయనకు చదువు మీద జిజ్ఞాస (ఏదైనా తెలుసుకోవాలన్న ఆసక్తి) తగ్గలేదు. అదే ఆయన జీవితాన్ని మరో మలుపు తిప్పింది. నలభై ఏళ్ల వయసులో 12వ తరగతి.. యాభై ఏళ్లకు బీఏ.. 63 ఏళ్లకు ఎంఏ పూర్తి చేశారు. ఏకంగా పాతిక పుస్తకాలు రాసి పబ్లిష్ చేవారు. లక్ష్మణరావు రాసిన ఒక వ్యాసం శాంగ్రిలా హెూటల్ ఉపాధ్యక్షుడిగా తెగ నచ్చేసింది.అంతే.. ఆయన గురించి తెలుసుకున్న పెద్ద మనిషి.. శాంగ్రీలా హెూటల్ కు టీ కన్సల్టెంట్ గా ఉపాధిని కల్పించారు. తన జీవితంలో మళ్లీ చదువుకొని ఉండకపోతే తాను ఈ రోజున ఫైవ్ స్టార్ హెూటల్లో ఉండేవాడిని కాదన్న ఆయన మాటలు అక్షర సత్యాలని చెప్పక తప్పదు. ఇక.. ఆయన వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే ఇద్దరు కొడుకులు. వారిద్దరు ఎంబీఏ చదివి బ్యాంక్ ఉద్యోగాలు చేస్తున్నారు. వయసు మీద పడిందన్న మాటను కొందరు చెబుతారు. వయసు అన్నది ఒక అంకె మాత్రమే. తరగని ఉత్సాహం.. సాధించాలన్న కసి ఉండాలే కానీ.. వయసు దేనికి అడ్డంకి కాదన్నది లక్ష్మణరావు లాంటి వారిని చూస్తే.. అర్థమవుతుంది.

# దళపతి విజయ్ ఇంటి పై చెప్పు.. భగ్గుమన్న తమిళనాడు

**పూంజేరి:**తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు దళపతి విజయ్ ఇంటిపై ఒక యువకుడు చెప్పు విసరిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరాతీస్తున్నారు.–టీవీకే ప్రత్యేక సమావేశంటీవీకే పార్టీ ఆవిర్భవించి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం మహాబలిపురం సమీపంలోని పూంజేరి గ్రామంలోని రిసార్ట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శులు, 2,500 మంది ముఖ్య నిర్వాహకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో తమిళ హక్కులు, భాషా అభిమానం, రాజకీయ మార్పులు, మత సామరస్యం వంటి అంశాలపై నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల వీసీకే పార్టీని వీడి టీవీకేలో చేరిన ఆదవ అర్జునన్ మాట్లాడుతూ డీఎంకే కూటమికి భవిష్యత్‌లో దెబ్బ తగలనుందని, విజయ్‌ను ఇకపై దళపతి కాక తలైవా అని పిలుద్దామని సూచించారు. విజయ్ కూడా 2026లో తమ పార్టీ గెలుపు తథ్యమని, రాష్ట్ర ప్రజల మద్దతుతో మరో చరిత్రను సృష్టించనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.– విజయ్ ఇంటిపై చెప్పు విసరిన ఘటనఈ సభ జరుగుతున్న సమయంలో, నీలాం గరైలో ఉన్న విజయ్ ఇంటిపై గుర్తు తెలి యని వ్యక్తి అకస్మాత్తుగా చెప్పు విసిరాడు. ఈ ఘటనను గమనించిన



సెక్యూరిటీ సిబ్బంది అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఆ యువకుడు అక్కడి నుంచి పరారీ అయ్యాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొందరు అతను మానసిక సమస్యలు ఉన్న వ్యక్తి కావొచ్చని అనుకుంటున్నప్పటికీ, విజయ్ అభిమానులు మాత్రం దీని వెనుక రాజకీయ కుట్ర ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా ఈ ఘటనపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.– భగ్గుమన్న అభిమానులువిజయ్ అభిమానులు ఈ ఘటనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరోపై కావాలనే కుట్ర పన్ని, అతని ఇంటిపై దాడి జరిగిందని భావిస్తున్నారు. పోలీసుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. విజయ్ రాజకీయంగా బలపడుతుండటంతో, కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటన మరింత ముదిరే అవకాశం ఉండటంతో పోలీసులు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు తేదీలు ఖరారు



**యాదగిరిగుట్ట :**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. యాదగిరిగుట్ట ఆలయంలో మార్చి 1 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 7న ఎదుర్కోలు మహోత్సవం, 8న తిరు కళ్యాణోత్యవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 9న దివ్య విమాన రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయంలో కళ్యాణాలు, హెూమాలు, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చణ సేవలను రద్దు చేసినట్లు యాదగిరిగుట్ట ఆలయ అధికారులు తెలిపారు. కాగా, యాదగిరిగుట్టలో పంచనారసింహస్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఏడాదితో 70 సంవత్సరాలు పూర్తవుతాయి.ఇక, కృష్ణశిలతో పునర్ నిర్మితమైన ఆలయంలో మూడోసారి జరగనున్నాయి ఈ వేడుకలు. తాజాగా, 50.5 అడుగుల ఎత్తు, ఐదంతస్తుల కృష్ణశిల విమాన గోపురం బంగారు కవచాలతో రూపొంది మహా దివ్యంగా దర్శనమిస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1న ప్రారంభమై 11న సహస్ర ఘటాభిషేకంతో ముగుస్తాయి.కాగా, యాదాద్రిలో నరసింహ స్వామివారు ఉగ్ర, జాల్వా, యోగ, గండబేరుండ, శ్రీలక్ష్మీ సమేత నారసింహుడిగా ఈ క్షేత్రంలో కొలువై ఉన్నారు. ఉగ్ర ఆకృతిలో వ్యాఘ్ర రూపంలో భయాన్ని తొలగిస్తారు. బాధల నుంచి విముక్తి కలిగించే దయామయుడిగా అఖండ జ్యోతి స్వరూపంలో అభయమిని స్తారు.న మ్మికొలిచినవారికి కొంగుబంగారమై గండబేరుండ రూపంలో దర్శనమిస్తారు. యోగ ముద్రలో భక్తులకు మానసిక ప్రశాంతత కలిగిస్తూ యోగానంద నారసింహుడిగా పూజలందుకుంటారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగినట్లుగా ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాకిస్థాన్‌కు అంత స్థాయి లేదు.. గట్టిగా ఇచ్చిపడేసిన భారత్!

**జమ్మూకశ్మీర్ :**ప్రజాస్వామ్యం అణిచివేత, మానవ హక్కుల ఉల్లంఘన మొదలైన విషయాలపై పాకిస్థాన్ స్పందించింది. అది కూడా ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ లో భారత్ వల్ల అవి పోతున్నాయని చెప్పుకొచ్చింది. పాక్ నోట ఇలాంటి మాటలు రావడం ఒకెత్తు అయితే.. అవి తమపై విమర్శలుగా మారడంపై భారత్.. గట్టిగా ఇచ్చి పడేసింది.అవును... ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్ పై పాకిస్థాన్ తరచూ తన అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... గతంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత్ పై నిరాధారమైన, దురుద్దేశపూరితమైన ప్రచారం చేసింది పాకిస్థాన్. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తింది.
ఈ మేరకు భారత దౌత్యవేత్త పెటల్ గెహ్లాట్ పాకిస్థాన్ ను గట్టిగా నిందించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయంగా నిషేధిత అతిపెద్ద ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ నిలయంగా మారిందని, పాకిస్థాన్ లో మైనారిటీలపై జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను ఆపాలని, భారతదేశం ఆక్రమిత ప్రాంతాలను పాకిస్థాన్ ఖాళీ చేయాలని గెహ్లాట్ కోరారు.ఈ నేపథ్యంలో



తాజాగా మరోసారి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో స్పందించింది పాకిస్థాన్. ఈ సంద ర్భంగా... జమ్ముకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణిచివేతకు గురవ ుతోందని.. మానవ హక్కుల ఉల్లంఘటన జరుగుతోందని భారత్ పై ఆరోపణలు గుప్పించింది. ఈ ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది.వివరాల్లోకి వెళ్తే... జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమావేశంలో పాకిస్థాన్ న్యాయ, మానవ హక్కుల మంత్రి ఆజం నజీర్ తరార్.. జమూకశ్మీర్ ని ఉద్దేశించి మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘటన జరుగుతోందని ఆరోపించారు. దీనిపై స్పందించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ధీటుగా స్పందించారు.ఇందులో భాగంగా... కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లడ్డాఖ్ లు ఎప్పుడూ భారత్ లో అంతర్భాగ మేనని.. దశాబ్దాల తరబడి పాకిస్థాన్ ఉగ్రవాదం కారణంగా దెబ్బతిన్న ఆ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని.. ప్రజస్వామ్య పురోగతి, ప్రజలకు గౌరవం కల్పించడం వంటివాటిపై భారత్ దృష్టి సారించిందని తెలిపారు. ప్రధాన ంగా... మానవ హక్కుల ఉల్లంఘన, మైనారిటీలను హింసిం చడంతో సహా ప్రజాస్వామ్య విలువలను పాటించని దేశం భారత్ కు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో లేదని అన్నారు. అసలు.. పలు ఉగ్రవాద సంస్థలకు ఆ దేశం ఆశ్రయం కల్పిస్తోందని.. అలాంటి దేశం తమపై ఆరోపణలు చేయడం మానాలని.. వారి ప్రజలకు సుపరి పాలనను అందించడంపై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు.

# అంగారకుడిపై బీచ్ గుర్తించిన శాస్త్రవేత్తలు... తెరపైకి కీలక విషయాలు!



**చైనా:**మనిషి తదుపరి మజిలీ అంగారక గ్రహం అని చాలా మంది భావిస్తున్న సంగతి తెలిసిందే. దీనికిపై స్పందించిన ఎలాన్ మస్క్.. అంగారకుడిపైకి మరో పదేళ్లలోపే మనుషులను పంపి ంచగలుగుతామని.. 20 ఏళ్లలో అక్కడ నగరాన్ని నిర్మి స్తామని ఇటీవల ఎక్స్ వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది.అవును... మనిషి మనుగడకు అంగారక గ్రహం అనుకూలంగా ఉంటుందని చాలా మంది అభిప్రాయపడుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. ఆ గ్రహంపై సుమారు 300 కోట్ల సంవత్సరాల నాటి బీచ్ ను శాస్త్రవేత్తలు గుర్తించారు. చైనాకు చెందిన రోవర్ అందించిన డేటా ఆధారంగా వారు ఈ క్లారిటీకి వచ్చారని అంటున్నారు.1970లలో నాసాకు చెందిన మెరైనర్–9 వ్యోమనౌక అందించిన చిత్రాల్లో... అంగారకుడిపై ఒకప్పుడు నీరు ప్రవహించిందని వెల్లడైంది. నాటి నుంచి ఆ గ్రహంపై నీటి ప్రవాహానికి సంబంధించి మరిన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. ఇందులో భాగంగా... ఆ గ్రహంపై 450 కోట్ల ఏళ్ల కిందటే నీరు ఉండేదనడానికి అక్కడ నుంచి వచ్చిపడ్డ ఉల్కల్లో ఆధారాలు దొరికాయని అంటున్నారు.వాస్తవానికి.. గత కొన్నేళ్లలో అంతరిక్ష శిలలు ఢీ కొట్టుకోవడం వల్ల అక్కడ ఏర్పడ్డ బిలాల్లోని ఉపరితలం కింద ఐస్ ఉన్నట్లు కూడా తేలిందని అంటున్నారు. అయితే.. అంగారకుడిపై నీరు ఉంటే.. అది ఎంత పరిమాణంలో ఉడేది.. అక్కడ నీరు ఎంతకాలం మనుగడ సాగించింది, అక్కడ సముద్రాలు ఉండేవా అనే ప్రశ్నలు శాస్త్రవేత్తలకు కీలకంగా మారాయి.ఈ నేపథ్యంలోనే అంగారకుడిపైకి చైనా పంపిన జురాంగ్ రోవర్ అందించిన డేటా అధారంగా తాజాగా ఆ దేశంతో పాటు అమెరికా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపట్టారు. ఈ సందర్భంగా.. అక్కడ ఉతోపియా ప్లానీషియా అనే ప్రదేశంలో ఒకప్పుడు మహా సముద్రం ఉండేదని.. దీని ఆధారంగా అక్కడ ఓ బీచ్ ఉండేదని తేల్చారు.ఈ పరిశోధన ఫలితాలు నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రొసీడింగ్స్ లో ప్రచురించబడ్డాయి. ఈ సందర్భంగా... అంగారక గ్రహంపై గత వాతావారణం, పురాతన జీవితం అవకాశాలపై వారి అవగాహనను విశ్లేషిస్తూ ఉన్నారు.

# వక్ఫ్ బిల్లుకు కేబినెట్ ఆమోదం..

**ఢిల్లీ :**జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రిపోర్ట్ ఆధారంగా వక్ఫ్ సవరణ బిల్లుకు ఫిబ్రవరి 19న జరిగిన సమావేశంలో కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జేపీసీ ప్రతిపాదించిన 23 మార్పులలో 14 మార్పులను మంత్రివర్గం ఆమోదించిందని సమాచారం. ఈ నేపథ్యంలో మార్చి 10న కీలక పరిణామం చోటు చేసుకోనుందని తెలుస్తోంది.అవును... ఈ ఏడాది జరిగిన బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో పార్లమెంటులో ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్య ఈ నివేదికను ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో రెండు సభల్లోనూ కార్యకలాపాలు కొద్దిసేపు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో.. జేపీసీ రిపోర్టుల నుంచి



కొన్ని అంశాలు తొలగించారంటూ ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.ఈ సందర్భంగా బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీ.. పక్షపాతంతో వ్యవహరించిందని.. సరైన సంప్రదింపులు లేకుండానే బిల్లును తొందరగా అమలు చేశారని మండిపడింది. ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో.. పాల్ వక్ఫ్ బిల్లును సభలో ఆవేశపూరితంగా తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించింది.అయితే.. ఆ ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ఇందులో భాగంగా... ప్రతిపక్ష వాదనలు సత్య దూరాలని.. జగదాంబికా పాల్ ప్రతీ ఒక్కరి అభిప్రాయాలు వినడానికి ప్రయత్నించారని, సవరణలను ప్రతిపాదించడానికి అందరికీ తగినంత సమయం ఇచ్చారని ప్యానెల్ సభ్యురాలు, లోక్ సభ ఎంపీ అపరాజిత సారంగి తెలిపారు.ఈ సమయంలో గత వారమే కేంద్ర మంత్రివర్గం జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్టును ఆమోదించిందని.. ఈ నేపథ్యంలో మార్చి 10న ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో ఈ వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ను క్రమబద్ధీకరణ బిల్లుకు లైన్ క్లియర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు.మరోపక్క జేపీసీలో బీజేపీ, దాని అనుబంధ పార్టీల నుంచి 16 మంది ఎంపీలు ఉండగా.. ప్రతిపక్ష పార్టీల నుంచి కేవలం 10 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే ప్రతిపక్షాల నుంచి వచ్చిన 44 మార్పులు తిరస్కరిం చబడ్డాయని.. బీజేపీ చేసిన 23 మార్పుల్లో 14 మార్పులను మంత్రి వర్గం ఆమోదించిందని అంటున్నారు.ఈ బిల్లు చట్టంగా మారితే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు సభ్యులుగా ఉంటారని అంటున్నారు. దీనిపై స్పందించిన కేంద్రం... వక్ఫ్ ఆస్తుల నిర్వహ ణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురా వడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని చెబుతోంది. అయితే... ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ విమర్శించారు!ఈ సందర్భంగా... వక్ఫ్ బోర్డులో ముస్లిమే తరులను నియమించడంపై ప్రధానంగా విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. హిందూ దేవాదాయ–ధర్మాదాయ పరిషత్తులు, క్రైస్తవుల బోర్డులు, సిక్కుల బోర్డుల్లో ఆయా మతాలవారు తప్పిస్తే వేరే మతాలవారు లేనప్పుడు.. ముస్లింల విషయంలోనే అలా చేయాలనుకోవడం ఏమిటని కాంగ్రెస్ సభ్యు లు ప్రశ్నిస్తున్నారు.దీనిపై ఇప్పటికే స్పందించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. స్వరణ లు వక్ఫ్ ప్రయోజనాల కోసం చేసినవి కావని, ఇవి వక్ఫ్ బోర్డుల్ని నాశనం మేసి, కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని పెంచుతాయని ఆరోపించారు. దీనివల్ల ముస్లింలు తమ మసీదులనూ కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.కాగా... జనవరి 29న ముసాయిదా నివేదికను జేపీసీ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 15–11 మెజారిటీ ఓటుతో నివేదికను ఆమోదించింది. ఈ సందర్భంగా బీజేపీ సభ్యులు చేసిన 14 సవరణలను కమిటీ ఆమోదించగా.. ప్రతిపక్ష సభ్యులు సూచించిన మార్పులను కమిటీ తిరస్కరించింది!కమిటీ ఆమోదించిన సవరణల ప్రకారం రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ముస్లిం ఓబీసీ వర్గానికి చెందిన ఒక సభ్యుడు ఉంటాడు. ఇదే సమయంలో.. రాష్ట్ర ప్రభుత్వాలు అఘాఖానీ, బోహ్రా వర్గాలకు ప్రత్యేక వక్ఫ్ బోర్డులను ఏర్పాటు సవరణల్లో ఉన్నాయి.

# సింగరేణి బొగ్గు ధర తగ్గించండి పరిశ్రమల యాజమాన్యాలు వినతి

**హైదరాబాద్ :**హైదరాబాద్ బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.
తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ



ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా , విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# టీమిండియాపై కుట్రకు ప్లాన్.. ఫలితం అనుభవించక తప్పలేదు



ఒకరి బాగు కోసం ఆలోచిస్తే మనకూ మంచే జరుగుతుంది. ఒకరికి చెడు జరగాలని తలచితే మనకూ అదే జరుగుతుందని పెద్దలు అంటుంటారు. స్వార్థం, ఈర్ష్య, ద్వేషం, అసూయతో కుట్ర పన్నితే ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరిస్తుంటారు. ఈ మాటలు సరిగ్గా ఇంగ్లండ్ జట్టుకు సూట్ అవుతాయి. టీమిండియాపై ఆ జట్టు పన్నిన కుట్రలు భగ్నమవడమే కాదు.. వాళ్లకే రివర్స్‌లో ఊహించని షాక్ తగిలింది. భారత్ మీద ఏడుస్తూ వచ్చిన ఇంగ్లీష్ టీమ్ మరోమారు ప్రతిష్టాత్మక ఐసీసీ టోర్నమెంట్ నుంచి గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటిదారి పట్టింది. అసలు.. ఇంగ్లండ్ పన్నిన కుట్ర ఏంటి? టీమిండియాను ఏ విషయంలో ఇబ్బంది పెట్టారు? అనేది ఇప్పుడు చూద్దాం..

పక్కా అనుకూలమంటూ..చాంపియన్స్ ట్రోఫీ మొదలైనప్పటి నుంచి టీమిండియాపై ఏడుస్తోంది ఇంగ్లండ్. భారత్ మ్యాచులన్నీ దుబాయ్‌లోనే జరగడం వల్ల ఆ టీమ్‌కు మిగతా జట్ల కంటే అదనపు ప్రయోజనం కలుగుతోందంటూ ఇంగ్లండ్ సీనియర్లు నాసిర్ హుస్సేన్, మైకేల్ వాన్ వంటి ప్రముఖులు విమర్శలు ఎక్కుపెట్టారు. ఒకే గ్రౌండ్‌లో ఆడటం వల్ల ప్రయాణ భారం లేకపోవడం, పిచ్‌తో పాటు కండీషన్స్‌కు ఈజీగా అలవాటు పడటం టీమిండియాకు అనుకూలమంటూ చెప్పుకొచ్చారు. క్రికెట్‌పై భారత్ పెత్తనం నడుస్తోందని.. ఇతర జట్లకు లేని బెనిఫిట్స్ రోహిత్ సేనకు ఎందుకంటూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఫలితం అనుభవించారువాన్, హుస్సేన్‌కు తోడుగా ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ లాంటి వాళ్లు కూడా భారత్‌పై విషంగక్కారు. టీమిండియా కప్పు గెలవొద్దనో ఏమో వరుసగా విమర్శలు ఎక్కుపెడుతూ రెచ్చగొడుతూ వచ్చారు. అయితే ఇప్పుడు అదే ఇంగ్లండ్ టీమ్‌కు రివర్స్ అయింది. ఆ జట్టు వరుసగా ఆసీస్, ఆఫ్ఘానిస్థాన్ చేతుల్లో ఓడి ఇంటిదారి పట్టింది. సెమీస్ లేదా ఫైనల్స్‌లో భారత్ చేతుల్లో దుబాయ్ వేదికగా ఓడి ఉంటే కొత్త కుట్రకు తెరదీసే అవకాశం ఉండేది. కానీ చిన్న జట్టయిన ఆఫ్ఘాన్ చేతుల్లో ఓడటంతో ఇంగ్లండ్‌కు ఇప్పుడు తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కావడం లేదు.

ఆడలేక మద్దెల ఓడుభారత్ మీద ఇంగ్లండ్, ఆసీస్ లాంటి పలు దేశాలు దుమ్మెత్తిపోయడం సరైన దేనా అనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే బీసీసీఐ ఒప్పుకుంది కాబట్టే చాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. మన టీమ్ దుబాయ్‌లో ఆడుతుందని ముందే నిర్ణయించారు. ఒకవేళ ఏదైనా దేశం భారత మ్యాచులు, వేదికల గురించి అభ్యంతరం వ్యక్తం చేయాలని అను కుంటే ముందే చేయాల్సింది. కానీ అంతా అయి ఏపోయాక, టోర్నీ సగానికి చేరుకున్నాక కాంట్రవర్సీ క్రియేట్ చేయడం కరెక్ట్ కాదనే కామెంట్స్ వస్తున్నాయి. ఆడలేక మద్దెల ఓ ఓడు అంటే ఇదేనని ఇంగ్లీష్ టీమ్‌పై చేస్తున్నారు.

# కన్నీళ్లు పెట్టుకున్న నంబర్ వన్ క్రికెటర్.. ఎంతటి యోధుడైనా ఓటమికి తలవంచాల్సిందే



గెలుపు ఇచ్చే కిక్‌ను ఆస్వాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ ఓటమి ఇచ్చే బాధను మాత్రం తీసుకోలేరు. ఎవరూ ఓడాలని అనుకోరు. అందునా ఆటల్లో ఫెయిల్యూర్స్‌కు పెద్దగా చోటు ఉండదు. ఎంతటి ప్లేయరైనా ఓటమి వల్ల కలిగే బాధ, ఒత్తిడిని జయించడం చాలా కష్టం. ఓడినప్పుడు భావోద్వేగాలను నియంత్రించుకోవడం తోపు ఆటగాళ్లకు కూడా అసాధ్యమనే చెప్పాలి. తాజాగా ఇది మరోమారు నిరూపితమైంది. చిన్న జట్టు చేతిలో తన టీమ్ అనూహ్య పరాజయం పాలవడంతో నంబర్ వన్ క్రికెటర్ తట్టుకోలేకపోయాడు. చిన్న పిల్లాడిలా గుక్కపెట్టి ఏడ్చాడు. మరి.. ఎవరా క్రికెటర్? ఏంటా కథాకమామీషు? అనేది ఇప్పుడు చూద్దాం..బాధ తట్టుకోలేక..ఇంగ్లండ్ టాప్ బ్యాటర్ జో రూట్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆఫ్ఘానిస్థాన్‌తో బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఇంగ్లీష్ టీమ్ 8 పరుగుల స్మాల్ మార్జిన్‌తో ఓటమిపాలైంది. ఆల్రెడీ ఆస్ట్రేలియా చేతుల్లో ఓడిన బట్లర్ సేన.. తాజాగా ఆఫ్ఘాన్ మీదా ఓడి ఇంటికి పయనమైంది. సెమీస్‌కు ముందే ఆ టీమ్ ప్రయాణం ముగిసింది. దీంతో రూట్ బాధ తట్టుకోలేకపోయాడు. నిన్నటి మ్యాచ్‌లో అతడు 111 బంతుల్లో 120 పరుగులు చేశాడు. ఆఖరి వరకు గెలుపు కోసం పోరాడాడు. అయినా టీమ్ ఓటమి చెందడంతో బాధ తట్టుకోలేక ఏడ్చేశాడు రూట్.ఆఖరి వికెట్ పడగానే..ఇంగ్లండ్ చివరి వికెట్ పడగానే డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లంతా నిరాశలో కూరుకుపోయారు. బట్లర్ బాధతో చూస్తూ ఉండిపోయాడు. అతడి పక్కనే ఉన్న రూట్ ఎమోషనల్ అయిపోయాడు. కన్నీళ్లు ఆపుకోలేకపోయాడు. దీనికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్స్.. పాపం రూట్.. ఎంత పోరాడినా అతడి టీమ్‌కు ఓటమి తప్పలేదని అంటున్నారు. ఒక్కడి వల్లే ఏదీ కాదని.. రూట్‌కు మిగిలిన సహచరులు కూడా సహకారం అందిస్తే ఇంగ్లండ్‌కు ఈ అవమానం తప్పేదని కామెంట్స్ చేస్తున్నారు. చాంపియన్ ప్లేయర్ కాబట్టి ఈ ఓటమి నుంచి అతడు త్వరగా బయటపడాలని కోరుకుంటున్నారు. కాగా, మూడు ఫార్మాట్లలోనూ దుమ్మురేపుతున్న రూట్..

# తుపాకులు పేలే చోట టపాసుల మోత.. ఇది తాలిబన్ల రాజ్యమేనా..




అసాధ్యం అనుకునే పనులను ఒక్కసారి చేసి చూపిస్తే అద్భుతం అంటాం. మరి.. అదే పనులను పదే పదే రిపీట్ చేస్తూ పోతే.. అత్యద్భుతం, అమోఘంగా పిలుచుకుంటాం. ఇప్పుడు ఆఫ్ఘానిస్థాన్ జట్టును అందరూ ఇలాగే పిలుస్తున్నారు. ఆఫ్ఘాన్ వీరుల పోరాటాన్ని, తెగువను, గెలుపును అంతా మెచ్చుకుంటున్నారు. క్రికెట్‌లో కొత్త శక్తి పుట్టుకొచ్చిందని పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. దీనంతటికీ కారణం.. ఒకే ఒక విజయం. చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన థ్రిల్లింగ్ మ్యాచ్‌లో షాహిదీ సేన 8 పరుగుల తేడాతో అనూహ్య విజయం సాధించి అందర్నీ షాక్‌కు గురిచేసింది.అడుగు దూరంవన్డే వరల్డ్ కప్-2023లో ఇంగ్లండ్‌ను ఆఫ్ఘాన్ ఓడించినప్పుడు చాలా మంది లైట్ తీసుకున్నారు. ఇది గాలివాటంగా వచ్చిన విజయం అనుకున్నారు. కానీ ఆ తర్వాత జరిగిన టీ20 ప్రపంచ కప్-2024లోనూ అద్భుతంగా రాణించి సెమీఫైనల్స్‌కు క్వాలిఫై అయింది ఆఫ్ఘాన్. ప్రస్తుతం జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలోనూ మరోమారు ఇంగ్లండ్‌ను ఓడించి తమ సత్తాను అనుమానిస్తే ముప్పు తప్పదని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపించింది. సెమీస్‌కు ఇంకో అడుగు దూరంలో తమ టీమ్ నిలవడంతో ఆఫ్ఘాన్ ప్రజలు సంబురాల్లో మునిగారు. నిత్యం తుపాకుల శబ్దాలు వినిపించే చోట ఇప్పుడు టపాసుల మోత మోగుతోంది.సంతోషం పట్టలేక..ఆఫ్ఘాన్ విజయాన్ని అక్కడి ప్రజలు ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తాలిబన్ల రాజ్యం అని కూడా మర్చిపోయి జనాలు ఒక్కసారిగా రోడ్ల మీదకు దూసుకొచ్చారు. టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ, ఒకర్నొకరు హగ్ చేసుకుంటూ సంబురాల్లో మునిగిపోయారు. కఠిన నిబంధనలు, చావుబతుకుల సంఘర్షణ మధ్య జీవించే ఆఫ్ఘాన్ పౌరులు తమ క్రికెట్ టీమ్ సాధించిన విజయంతో ఉద్వేగానికి లోనయ్యారు. సంతోషం పట్టలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. అక్కడి సెలబ్రేషన్స్ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ప్యూర్ ఈవీ వినియోగదారులకు బంపర్ ఆఫర్




ప్యూర్ ఈవీ సంస్థ.. తమ కస్టమర్ల కోసం గొప్ప ఆఫర్‌ను పండగ వేళ తీసుకు వచ్చింది. అందులోభాగంగా.. 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాంను ఆ సంస్థ ప్రవేశపెట్టింది. ఆ క్రమంలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు భారీ క్యాష్‌బ్యాక్ ఆఫర్లును ఆ సంస్థ ప్రకటించింది. దేశ రాజధాని న్యూఢిల్లీ.. కాలుష్యపు కోరల్లో చిక్కుకొంది. ఇదే పరిస్థితి మిగతా మహానగరాలకు వర్తిస్తే.. పరిస్థితి దారుణంగా మారుతోంది. అలాంటి వేళ.. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించే విధంగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దీంతో పలు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు ఏర్పాటయ్యాయి. వాటిలో దిగ్గజ సంస్థ ప్యూర్ ఈవీ సదరు సంస్థ.. తమ కస్టమర్ల కోసం గొప్ప ఆఫర్‌ను తీసుకు వచ్చింది. అదీకాక వరుస పండగలు శివరాత్రి, హోలీ, ఉగాది, రంజాన్ పండగలు కూడా రావడంతో.. ఆ సంస్థ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. అందులోభాగంగా.. 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాంను ఆ సంస్థ ఆవిష్కరించింది. ఇందులో వినియోగదారులను ఆకట్టుకునే క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ఉన్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.మార్చి 31 వరకు ఈ ఆఫర్.. 2025, మార్చి 31వ తేదీలోగా ప్యూర్ ఈవీ వాహనాలను కొనుగోలు చేసే కొత్త కస్టమర్లకు 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాం వర్తించనుందని తెలిపింది. అలాగే ఆయా అవుట్‌లెట్స్‌లో స్టాక్స్ ఉన్నంత వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని వివరించింది. ఈ పథకం కింద ప్యూర్ ఈవీ స్కూటర్‌ను కొనుగోలు చేసేలా తమ స్నేహితులు, ఫ్యామిలీ మెంబర్స్‌ను రిఫర్ చేసే కస్టమర్లు రూ. 40 వేల క్యాష్ బ్యాక్ రివార్డులు పొంద వచ్చని పేర్కొంది.రూ.4 వేల క్యాష్‌బ్యాక్ ఓచర్లు:ప్రస్తుత, కొత్త ప్యూర్ ఈవీ వినియోగదారులకు వారి రిజిస్టర్డ్ లభించనున్నాయి.

# పాక్ ని నిండా ముంచిన వర్షం !



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఆతిథ్య పాక్ ఆశలపై వరుణుడునీళ్లు జల్లాడు. ఈరోజు (గురువారం) రావల్పిండి వేదికగా పాకిస్థాన్‌బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షార్పణమైంది. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుం డటంతో టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకు న్నారు.దీంతో ఇరు జట్లకు ఒక్కో పాయింట్ లభించింది. ఇప్పటికే ఈ టోర్నీలో పాకిస్థాన్-బంగ్లాదేశ్ సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.అయితే, డిఫెండింగ్ ఛాంపియన్‌గా టోర్నీలోకి అడుగుపెట్టిన పాకిస్థాన్ ఒక్క విజయం కూడా సాధించకుండానే తమ ప్రస్థానాన్ని ముగించింది. 29 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యమిచ్చిన పాకిస్థాన్.. దారుణమైన ప్రదర్శనతో అభిమానులను నిరాశపరిచింది. గ్రూప్-ఏలో ఉన్న పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవడం గమనార్హం. ఇక గ్రూప్-ఏ నుంచి భారత్, న్యూజిలాండ్ సెమీస్ చేరాయి.

# టీమిండియా భారీ విరాళం.. మనసులు గెలిచారు బాస్



టీమిండియా మరోమారు మంచి మనసును చాటుకుంది. గొప్ప పని కోసం భారీ విరాళం ప్రకటించింది. దక్షిణాసియా బాగు కోసం బ్రిటీష్ ఆసియా ట్రస్ట్ అనే సంస్థతో కలసి నడిచేందుకు సిద్ధమైంది. అయితే టీమిండియా అంటే రోహిత్ సేన అని పొరబడే అవకాశం ఉంది. సౌత్ ఏషియా డెవలప్‌మెంట్ కోసం ముందుకొచ్చారు భారత దిగ్గజ క్రికెటర్లు. సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ వంటి లెజెండరీ క్రికెటర్స్ బ్రిటీష్ ఆసియా ట్రస్ట్‌తో చేతులు కలిపారు. ఆ రీజియన్‌లోని ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ముందుకొచ్చారు.జీవితాల్లో కొత్త వెలుగులుసచిన్, యువీ, పఠాన్ బ్రదర్స్ లాంటి మాజీ క్రికెటర్లంతా కలసి ఇప్పుడు ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో ఆడుతున్నారు. ఇండియా మాస్టర్స్ జట్టు తరఫున బరిలోకి దిగి ప్రత్యర్థుల భరతం పడుతున్నారు. వయసు మీద పడినా అదే జోరుతో టోర్నీలో హోరెత్తిస్తున్నారు. తాజాగా బ్రిటీష్ ఆసియా ట్రస్ట్‌తో ఇండియా మాస్టర్స్ టీమ్ చేతులు కలిపింది. ఆ ట్రస్ట్‌ను చారిటీ పార్ట్‌నర్‌గా ఎంచుకుంది. తద్వారా దక్షిణాసియా ప్రాంతంలో విద్య, జీవనం, బాలల రక్షణ, మానసిక ఆరోగ్యం, ప్రకృతి సంరక్షణ కోసం ఇండియా మాస్టర్స్ టీమ్ వర్క్ చేయనుంది.మెచ్చుకోవాల్సిందే..ఫండ్ రైజింగ్‌తో బ్రిటిష్ ఆసియా ట్రస్ట్‌కు సాయం అందించనున్నారు దిగ్గజ ఆటగాళ్లు.

ఇండియా మాస్టర్స్ టీమ్‌కు చారిటీ పార్ట్‌నర్‌గా ఎంపికవడం గౌరవంగా భావిస్తున్నామని ఆ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హితన్ మెహతా అన్నారు. స్టార్ క్రికెటర్ల అండతో మరింత మంది విద్యార్థులు, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాగా, భారత మాజీ ఆటగాళ్లు చేసిన పనిని నెటిజన్స్ మెచ్చుకుంటున్నారు. ఫండ్ రైజింగ్ కోసం ముందుకు రావడం, విద్యార్థులతో పాటు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు శ్రీకారం చుట్టడం నిజంగా అభినందనీయమని అంటున్నారు.

# ఒక్క బాల్ పడకుండానే మ్యాచ్ రద్దు.. గాచారం అంటే ఇదే..



అదృష్టం బాగోకపోతే అరటి పండు తిన్నా పన్ను విరుగుతుందని పెద్దలు అంటు ంటారు. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు పరిస్థితి అలాగే ఉంది. ఆ టీమ్ ఏం చేసినా అంతా బెడిసి కొడుతోంది. చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. మెగా టోర్నీని హోస్ట్ చేస్తున్నామనే సంతోషం లేకుండా పోయింది. నిర్వహణ లోపాలతో పరువు తీసుకుంటున్న పాక్.. బరిలోకి దిగి రాణిస్తుందా అనుకుంటే అక్కడా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆడిన 2 మ్యాచుల్లో ఓడి సెమీస్ రేసు నుంచి తప్పుకున్న రిజ్వాన్ సేన.. మూడో దాంట్లోనైనా గెలుస్తుందేమోనని భావిస్తే అక్కడా గాచారం అడ్డు పడింది.అడ్డుపడిన వరుణుడుచాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని పాకిస్థాన్ ఒక్క గెలుపు కూడా లేకుండానే ముగించింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన దాయాది జట్టు.. గ్రూప్ స్టేజ్‌లో భాగంగా న్యూజిలాండ్, టీమిండియాతో జరిగిన మ్యాచుల్లో ఓడి ఇంటిముఖం పట్టింది. దీంతో బంగ్లాదేశ్‌తో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లోనైనా గెలిచి అభిమానులకు ఊరట కలిగించాలని అనుకుంది. కానీ వరుణుడు అడ్డుపడ్డాడు. రిజ్వాన్ సేన ఆశలపై నీళ్లు చల్లాడు.

వాన కారణంగా పాక్-బంగ్లా మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. ఎడతెరపి లేని వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తున్న రావల్పిండిలో ఉదయం నుంచి వాన కురిసింది. గ్రౌండ్ చిత్తడిగా మారడం, ఔట్‌ఫీల్డ్ జలమయం కావడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు అంపైర్లు. పాక్‌తో పాటు బంగ్లా కూడా ఒక్క విజయం లేకుండానే టోర్నమెంట్‌ను ముగించింది.

# అలాంటోడు మళ్లీ వస్తున్నాడు.. ఇక ప్రత్యర్థులకు చెమటలే..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎందరో టాలెంటెడ్ ప్లేయర్లను వరల్డ్ క్రికెట్‌కు అందించింది. సత్తా ఉన్న యువకులకు గోల్డెన్ చాన్స్‌లు ఇచ్చి ఎంకరేజ్ చేసింది. పెద్దగా పరిచయం లేని ఇతర దేశాల ఆటగాళ్లనూ కోటీశ్వరులను చేసింది. డబ్బుతో పాటు పేరు, గుర్తింపు, క్రేజ్ ఇచ్చి ప్రోత్సహించింది. స్టార్ ఆటగాళ్లను డెమీ గాడ్స్‌ను చేసింది. అలా ఐపీఎల్ వల్ల తన క్రేజ్‌ను మరింత పెంచుకున్న ఓ తోపు ప్లేయర్ మళ్లీ లీగ్‌లోకి వచ్చేస్తున్నాడు. 7 సీజన్ల పాటు క్యాష్ రిచ్ లీగ్‌లో బౌలర్లకు నరకం చూపించినోడు ఇప్పుడు పాత జట్టులోకి కొత్త పాత్రలో ఎంట్రీ ఇస్తున్నాడు. క్లాస్, మాస్ మిక్స్ చేసిన బ్యాటింగ్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన అలాంటోడు తిరిగి వస్తున్నాడంటే అంతా వణుకుతున్నారు. మరి.. ఎవరా ప్లేయర్ అనేది ఇప్పుడు చూద్దాం..కోచ్ రోల్‌లో తొలిసారి..ఇంగ్లండ్ లెజెండ్ కెవిన్ పీటర్సన్ ఐపీఎల్ రాక ఖాయమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అతడితో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ టీమ్ మెంటార్‌గా అతడు ఎంపికయ్యాడు. ఐపీఎల్-2025లో మెంటార్ రోల్‌లో ఢిల్లీని నడిపించనున్నాడు పీటర్సన్. హెడ్ కోచ్ హేమంగ్ బదాని, అసిస్టెంట్ కోచ్ మాథ్యూ మాట్, బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ వేణుగోపాల రావుతో కలసి ఢిల్లీ గెలుపు కోసం వ్యూహాలు రచించనున్నాడు. ఒకప్పుడు ఆటగాడిగా ఐపీఎల్‌లో దుమ్మురేపిన పీటర్సన్.. ఆ తర్వాత కామెంటేటర్‌గానూ ఆడియెన్స్‌ను అలరించాడు. కానీ కోచింగ్ రోల్‌లో కనిపించడం మాత్రం ఇదే ఫస్ట్ టైమ్. 2014లో తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ జట్టులోకే అతడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నాడు. మరి.. కప్పు కోసం కొట్లాటలో డీసీ టీమ్‌ను అతడు ఏ విధంగా ముందంజలో ఉంచుతాడో చూడాలి.

# సందిగ్ధంలో డైరెక్టర్ శంకర్!

గతంలో స్టార్ డైరెక్టర్ శంకర్ తో సినిమా చేయడానికి యువ కథానాయకులు ఉవ్విళ్ళూరే వాళ్ళు. స్టార్ హీరోలైతే... ఆయన నుండి పిలుపు కోసం వేచి ఉండేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. శంకర్ ఎవరితో అయినా సినిమా చేస్తాను అంటే... సదరు హీరోలు ఏదో ఒక వంక చెప్పి తప్పించుకునే పరిస్థితి వచ్చేసింది. భారీ అంచనాలతో రూపుదిద్దుకున్న 'ఇండియన్ -2'పాటు దాని వెనుకే వచ్చిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' దారుణంగా పరాజయం పాలు కావడమే దానికి కారణం.పరాజయాల పలకరింపుకు తోడు... శంకర్ ను కాపీ రైట్ యాక్ట్ సైతం చాలా ఉక్కిరి బిక్కిరి చేసింది. దాదాపు పది కోట్ల విలువైన ఆయన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. దీనికి తగ్గట్టుగా శంకర్ ఇప్పుడు వాట్ నెక్స్ట్ అనేది తేల్చుకోలేకుండా ఉన్నాడట. 'ఇండియన్ -2' చిత్రాన్ని తీస్తున్నప్పుడే దానికి మరో భాగంగా 'ఇండియన్ -3' ని తెరకెక్కించాడు. కొద్ది రోజుల షూటింగ్ మినహా ఈ సినిమా



పూర్తయిపోయింది. అయితే 'ఇండియన్ -2' ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో ఈ భాగాన్ని ఓటీటీలో విడుదల చేస్తారన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ కు ముందు... ఓటీటీలో కాదు థియేటర్లలోనే 'ఇండియన్ -3' వస్తుందనే ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆ సినిమా గురించిన ఊసే లేదు. ఎప్పటిలానే... ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్... తాజాగా అజిత్ మూవీ 'విడా ముయార్చి'ని విడుదల చేసి, మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. చిత్రం ఏమంటే... అజిత్ తోనే ఇప్పుడు శంకర్ సినిమా చేయాలని అనుకుంటున్నాడట. తమిళ చారిత్రక నవల 'వేల్పారి' ఆధారంగా ఓ చిత్రం రూపొందిం చాలని శంకర్ కొంతకాలంగా భావిస్తున్నాడు.
అదే అజిత్ తో చేస్తాడా? లేక అజిత్ కోసం వేరే కథ తయారు చేస్తాడో తెలియదు. ఇదిలా ఉంటే అజిత్ ప్రస్తుతం స్పెయిన్ లో కార్ రేసింగ్ కాంపిటీషన్ లో బిజీగా ఉన్నాడు.
అక్కడ నుండి వచ్చిన తర్వాత శంకర్ కథ నచ్చితే అజిత్ డేట్స్ ఇవ్వొచ్చు. కానీ ఇవాళ శంకర్ ఉన్న పరిస్థితుల్లో అజిత్ డేట్స్ ఇస్తాడా? లేదా? అనేది కూడా ప్రశ్నార్థకమే!

# 97వ ఆస్కార్ వేడుకకు... ఇక నాలుగు రోజులే

సినిమా అభిమానులను అలరిస్తూ ఆస్కార్ వార్డుల వేడుక సాగనుంది. ప్రపంచవ్యాప్తంగా సినిమాలకు సంబంధించి ఎన్ని అవార్డులు ప్రకటిస్తున్నా, అమెరికాలోని లాస్ ఏంజెలిస్ ఇంద్రంగా సాగే అకాడమీ అవార్డుల వేడుక తీరే వేరు. సినిమాలంటే అంతగా ఆసక్తి చూపించని వారు సైతం ఆస్కార్ అవార్డుల వేడుకను కళ్ళింతలు చేసుకొని చూస్తారంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆకర్షించే 97వ ఆస్కార్ అవార్డుల వేడుక భారతీయ కాలమానం ప్రకారం ఈ సంవత్సరం మార్చి 3వ తేదీ ఉదయం 5 గంటల నుండి జరగనుంది. వాస్తవానికి అమెరికాలో మార్చి 2వ తేదీ ఆదివారం సాయంకాలం నుండే సందడి సాగనుంది. ఆ రోజు రాత్రి 7 గంటల నుండి 10 గంటల దాకా ఈ వేడుక జరుగుతుంది.





లాస్ ఏంజెలిస్ లోని డాల్బీ థియేటర్ వేదికగా 97వ ఆస్కార్ అవార్డుల వేడుక సాగనుంది. 97వ ఆస్కార్ అవార్డుల వేడుక 'హులు' లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. దీంతో పాటు 'హులు లైవ్ టీవీ, యూట్యూబ్ ఏటి అండ్ టి టీవీ, ఫ్యూబో టీవీ' లోనూ ఈ వేడుకను వీక్షించవచ్చు. ఏబీసీ డాట్ కామ్ లోనూ, ఏబీసీ యాప్ ద్వారా కూడా ఆస్కార్ వేడుకను చూసే వీలుంది. అమెరికా టెలివిజన్ హోస్ట్, కమెడియన్ కనాన్ ఓ బ్రియెన్ ఈ వేడుకను నిర్వహించనున్నారు. కనాన్ ఓ బ్రియెన్ ఆస్కార్ వేడుకలో హోస్ట్ గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఈ యేడాది జనవరిలో లాస్ ఏంజెలిస్ లోని అడవుల్లో దావానలం చెలరేగి పట్టణాలకు నగరాలకు కూడా దాని సెగ తగిలింది. ఈ నేపథ్యంలో ఆస్కార్ అవార్డుల వేడుకను వాయిదా వేస్తారని భావించారు. అయితే అకాడమీ అవార్డుల నిర్వాహకులు నామినేషన్స్ ను ప్రకటించడంలో వాయిదాలు వేసినా, వేడుకను మాత్రం ముందుగా అనుకున్న మార్చి 2వ తేదీనే నిర్వహించడానికి కంకణం కట్టుకున్నారు. అందువల్ల 'వైల్డ్ ఫైర్స్' ప్రభావం ఆస్కార్స్ పై లేనట్టే అని పరిశీలకులు చెబుతున్నారు. మొత్తం 23 విభాగాల్లో అవార్డుల ప్రదానం జరగనుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ నటి, ఉత్తమ నటుడు – అన్నవే ఆస్కార్ అవార్డుల్లో అత్యున్నతంగా నిలిచేవి. వీటితో పాటు ఉత్తమ సహాయనటి, ఉత్తమ సహాయనటుడు కూడా ఉంటాయి. ఇక రచనకు సంబంధించిన అవార్డుల్లో ఉత్తమ స్క్రీన్ ప్లే లో ఒరిజినల్, అడాప్టెడ్ అని రెండు విభాగాలు ఉంటాయి. వీటి తరువాత అత్యంత ఆసక్తి కలిగించే అవార్డు బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిలిమ్ అన్నదే. గతంలో ఈ అవార్డును బెస్ట్ ఫారెన్ మూవీ అని పేర్కొనేవారు. కొంతకాలంగా ఆ పేరు స్థానంలో ఉత్తమ అంతర్జాతీయ చిత్రం అన్నది నిలచింది. బెస్ట్ యానిమేటెడ్ మూవీ, బెస్ట్ యానిమేటెడ్ షార్ట్ ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిమ్, బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిమ్ అన్న అవార్డులు కూడా ఉన్నాయి. బెస్ట్ మ్యూజిక్ లో ఒరిజినల్ స్కోర్, ఒరిజినల్ సాంగ్ అని రెండు విభాగాలు ఉన్నాయి. తరువాత బెస్ట్ సౌండ్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఫిలిమ్ ఎడిటింగ్, బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్, ఉంటాయి.

# అందరి చూపు... 'ఎమిలియా పెరేజ్' వైపే

ప్రతి సంవత్సరం అకాడమీ అవార్డ్స్ ఏదో ఒక సినిమా అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తూ ఉంటుంది. అత్యధిక నామినేషన్స్ పొందడం వల్ల కానీ, ఆస్కార్ అవార్డుల కంటే ముందు సాగే వేరే అవార్డులు సాధించడం వల్ల కానీ ప్రతియేటా కొన్ని సినిమాలు ఆస్కార్ బరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయి. 97వ ఆస్కార్ అవార్డుల్లో ఫ్రెంచి సినిమా 'ఎమిలియా పెరెజ్' ఈ సారి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కారణం ఏంటంటే ఈ సారి ఎక్కువ నామినేషన్స్ పొందిన సినిమాగా 'ఎమిలియా పెరెజ్' నిలచింది. ఈ చిత్రం 13 నామినేషన్స్ పొందింది. అందునా ఓ నాన్-ఇంగ్లిష్ మూవీఅన్ని నామినేషన్స్ సొంతం చేసుకోవడం ఇదే మొదటిసారి. ఇంతకు ముందు 2000లో యాంగ్ లీ రూపొందించిన చైనీస్ మార్షియల్ ఆర్ట్స్ మూవీ 'క్రౌచింగ్ టైగర్ – హిడెన్ డ్రాగన్' 2018లో తెరకెక్కిన స్పానిష్ సినిమా 'రోమా' చిత్రాలు పదేసి ఆస్కార్ నామినేషన్స్ సొంతం చేసుకున్నాయి. వాటి రికార్డును ఇప్పుడు 'ఎమిలియా పెరేజ్' బద్దలు కొట్టింది. అందువల్ల అందరి చూపు 'ఎమిలియా పెరేజ్' వైపు సాగుతోంది. 2018లో 10 ఆస్కార్ నామినేషన్స్ సంపాదించిన స్పానిష్ మూవీ 'రోమా' మూడు ఆస్కార్లు సొంతం చేసుకుంది. బెస్ట్ ఫారిన్ లాంగ్వేజ్ ఫిలిమ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రఫీ అవార్డులను తన ఖాతాలో వేసుకుంది. దీనికంటే ముందు



2000 సంవత్సరంలో పది ఆస్కార్ నామినేషన్స్ పొందిన చైనీస్ మార్షియల్ ఆర్ట్స్ పిక్చర్ 'క్రౌచింగ్ టైగర్ – హిడెన్ డ్రాగన్' నాలుగు ఆస్కార్లను అందుకుంది. అందులో బెస్ట్ ఫారెన్ లాంగ్వేజ్ ఫిలిమ్, బెస్ట్ ఆర్ట్ డైరెక్షన్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డులను 'క్రౌచింగ్ టైగర్ హిడెన్ డ్రాగన్' సొంతం చేసుకుంది. ఈ రెండు సినిమాలను తలదన్నేలా 13 ఆస్కార్ నామినేషన్స్ పొందిన 'ఎమిలియా పెరేజ్' ఎన్ని అవార్డులు పోగేస్తుందో చూడాలన్నదే అందరి ఆశ!

# కాయదు లోహర్ పంట పండింది...



మూడేళ్ళ క్రితం శ్రీవిష్ణు మూవీ 'అల్లూరి'లో నటించిన కాయదు లోహర్ తాజాగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో 'అల్లూరి'లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్ గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్ హీరోగా కె.వి. అనుదీప్ (%ఖఎ ాూఅబనవవజూ%) దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న 'ఫంకీ' మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది. ఇవాళ సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థలోకి ఏ హీరోయిన్ అయినా అడుగుపెడితే... వాళ్ళ జాతకం మామూలుగా ఉండటం లేదు. వరుసగా అదే బ్యానర్ లో సినిమా ఛాన్సులు దక్కడమే కాదు... కలిసొస్తే... స్టార్ హీరోల పక్కన కూడా అవకాశం లభిస్తుంటుంది. అంత గొప్ప ఛాన్స్ దక్కడం పట్ల కాయదు ఫుల్ పరాజయం పాలైంది.

## నా పిల్లల్ని ఉగ్రవాద సంస్థలో చేరమంటున్నారు : నటి ప్రియమణి



నటి ప్రియమణి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు. అందం, నటన, డ్యాన్స్ లతో ఆకట్టుకుంటున్నారు. యంగ్ హీరోయిన్లతో పోటీగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంట ున్నారు. తెలుగుతో పాటు హిందీలోనూ ప్రస్తుతం బిజీగా మారారు. అయితే ఆమె 2017లో మతాంతర వివాహం చేసుకు న్నారు. తన బాయ్ ఫ్రెండ్ ముస్తాఫారాజ్ ను పెళ్లిచేసుకున్నారు. అయితే 2016లోనే వీరి ఎంగేజ్ మెంట్ జరిగింది. ఆ రోజు నుంచి వీరిపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్, విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సంచలన విషయాలు వెల్లడించారు. తన ప్రియుడు ముస్తాఫారాజ్ ను వివాహం చేసుకున్నప్పటినుంచి కొందరు తనను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎమోషనల్ అయ్యారు. ఆఖరికి తనకు పుట్టబోయే పిల్లల గురించి కూడా అసభ్యకర కామెంట్స్ చేస్తున్నారని భావోద్వేగానికి లోనయ్యారు. "నాకు ఎంగేజ్‌మెంట్ జరగ్గానే నా బంధువులు, స్నేహితులు ఆనందిస్తారని అనుకున్నా. కానీ పెళ్లి తర్వాత నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి. పిల్లలు పుట్టాక వారిని జాయిన్ చేస్తారా అని కామెంట్స్ పెడుతున్నారు. అవి ఎంతగానో బాధ పెడుతున్నాయి. ఇప్పటికీ కూడా నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే కామెంట్స్ అన్నీ మా వివాహం మీదనే ఉంటాయి. అవి చూసినప్పుడు బాధగా ఉంటుంది" అని ప్రియమణి తెలిపారు. కొలెస్ట్రాల్ కరిగిపోవాలంటే ఉదయం ఇవి చేస్తే చాలు.. నెల రోజుల్లో మాయం! ఇక నటి ద్యూటీ సినిమాలో కనిపించారు.

## ఆ లేడి డైరెక్టర్‌తో మెగాస్టార్ రెండు గంటలు మీటింగ్.. రీజన్ ఏంటంటే ?

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. ముగింపు దశకు చేరుకున్న ఈ మూవీ 2025 సమ్మర్‌లో విడుదల కానుంది. ఆ తర్వాత అనిల్ రావిపూడి సినిమానే ప్రారంభం అవుతుందని సమాచారం. ఇప్పటికే అనిల్ రావిపూడి సైతం స్క్రిప్ట్ సిద్ధం చేసే పనిలో



ఉన్నారట. ఆ స్క్రిప్ట్ ఫైనల్ అయిన తర్వాత మే, జూన్ నెలలో నుంచి సినిమా పట్టాలెక్కించి వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నట్టు ఆ సినిమా నిర్మాత సాహు గారపాటి పేర్కొన్నారు.అలానే శ్రీకాంత్ ఓదెలతో కూడా ఒక సినిమాకు కమిట్ అయ్యారు మెగాస్టార్. ఇంతటి బిజీ షెడ్యూల్ లో ఉండి కూడా చిరు ఓ లేడి డైరెక్టర్ కి రెండు గంటలు సమయం కేటాయించి.. కలవడం, మాట్లాడడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇంతకీ ఆ లేడి దర్శకురాలు ఎవరు ? బాస్ ఏం మాట్లాడారు ? నెక్స్ట్ మూవీ ఆమెతో చేయబోతున్నారా అని హాట్ టాపిక్ గా డిస్కషన్ నడుస్తోంది.ఈ క్రమంలోనే ఆ లేడీ డైరెక్టర్ స్వాతినిగా తెలుస్తోంది. ఆమె గతంలో నిహారికతో ఓ సినిమా చేసింది. నిహారిక పెళ్లి కంటే ముందుగానే ఈ ప్రాజెక్ట్ చేయాల్సింది. అప్పుడు అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. రీసెంట్ గానే స్వాతిని ఆ మూవీని పూర్తి చేసింది. నిహారికతో స్వాతినికి మంచి రిలేషన్ ఉంది. ఇక ఈ రిలేషన్‌తోనే ఇలా మెగాస్టార్ చిరంజీవి వద్దకు వచ్చేసింది లేడి డైరెక్టర్.

## అక్షయ్ కుమార్ .. శివుడు.. విష్ణు ఏమన్నాడంటే..



"శివుడి గురించి ఈ తరంలో ఎవరు ఆలోచించినా అక్షయ్‌కుమార్ రూపమే గుర్తుకువస్తుందన్నారు" మంచు విష్ణు. ఆయన నటిస్తున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా మీడియా కోసం ప్రత్యేకంగా హిందీ టీజర్‌ను లాంఛ్ చేశారు."నేను మోహన్‌బాబు కుమారుడిని అని చెప్పడానికి గర్వపడతాను. ఆయన లేకపోతే నేను నటుడిని అయ్యేవాడిని కాదు. నాన్న కారణంగానే అక్షయ్ కుమార్ కూడా ఈ చిత్రంలో నటించారు. చిత్రీకరణ సమయంలో అక్షయ్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. ఈ చిత్రంలో చేసిన ప్రతి ఒక్కరూ వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. ఈ చిత్రీకరణ ప్రారంభం అయ్యాక నాలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఉన్నతంగా ఆలోచిస్తున్నా. మోహన్‌లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ తరంలో శివుడు అంటే మొదట గుర్తుకువచ్చే పేరు అక్షయ్‌కుమారే" అని విష్ణు చెప్పారు.

## గుసగుసలే నిజమయ్యాయి.. పూజా ఇన్..





కూలీ' సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది.రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'నాగార్జున శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది.దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేదేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని 'కావాలయ్యా' పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఉంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656